కరీంనగర్ వార్త
ఆదివారం 18, డిసెంబర్ 2022 16 పేజీలు

## మన ఊరు-మన బడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



2లో...

## మున్సిపల్ వ్యవస్థ ఇప్పటికైనా

# గాడిలో పడేనా..?




**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** మున్సిపల్ కమీషనర్‌లు జగిత్యాల మున్సిపల్‌లో పనిచేయడానికి ఎందుకు భయపడుతున్నారో, ఎందుకు విముకత చూపుతున్నారో ఎవరికి అర్థం కావడం లేదు. జగిత్యాల పురపాలక సంఘంలో ఏమి జరుగుతుందో తెలియదు కాని వచ్చిన కమీషనర్ సంవత్సరం లోపే వెనుదిరిగిపోవడంతో జగిత్యాల జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల మున్సిపాలిటీలో పాలకవర్గం ప్రారంభం అయినప్పటి నుండి ఏదో ఒక సమస్యతో మున్సిపల్ కమీషనర్, చైర్మన్, ప్రజాప్రతినిధుల మధ్య బేధాభిప్రాయాలు పొడచూపుతున్నాయి. దీంతో పాలకవర్గం భాద్యతలు చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు అనగా సుమారు 3 సంవత్సరాల కాలంలో దాదాపు 10 మంది కమీషనర్లు భాద్యతలు చేపట్టి కొద్దికాలమే పని చేసి సెలవులలో ఉండటం, మళ్లీరావడం ఎవరి ఒత్తిడితోనో తెలియదు గాని కొద్ది రోజులకే బదిలీ పై వెళ్తున్నారు.

వచ్చిన కమీషనర్ సంవత్సరం లోపే ట్రాన్స్‌ఫర్

కమీషనర్‌లపై ప్రజా ప్రతినిధుల ఒత్తిడి

ఉద్యోగ భద్రతకై కమీషనర్ల బదిలీలు

జగిత్యాల మున్సిపల్‌లో పనిచేయడానికి విముకత

ఎట్టకేలకు మున్సిపల్ కమీషనర్‌గా బోనగిరి నరేష్ భాద్యతలు

2 లో..

## ధనుర్మాసం పరమ పవిత్రం



2లో...

**వేములవాడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

### జనవరి 14 వరకు కొనసాగనున్న ధనుర్మాస పూజలు

### భక్తులతో పోటెత్తుతున్న ఆలయాలు

సూర్యదేవుడు ధనస్సు రాశిలో ప్రవేశం చడంతో మొదలై సంక్రాంతి ముందు రోజు భోగి పండుగ రోజు వరకు సూర్యుడు మకర రాశిలో ప్రవేశించేంత వరకు ఉండే మాసం ధనుర్మాసం. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబర్ 17వ తేదీన ప్రారంభమై జనవరి 14న ముగియనుంది. డిసెంబర్ 17వ తేదీ నుండి స్వామి వారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. వైష్ణవులు ధనుర్మాస వ్రతానికి శ్రీకారం చుడతారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన మాసం ధనుర్మాసం. గోదాదేవి(ఆండాళ్) మార్గళి వ్రతం పేరుతో ధనుర్మాసమంతా విష్ణు వ్రతం చేపట్టి స్వామిని కీర్తించింది. ధనుస్సంక్రమణం రోజు స్నానాలు, పూజలు, జపాలు చేయడం మంచిది. సూర్యాలయాలు, వైష్ణ వాలయాలు సందర్శించడం శుభప్రదం.

## అట్రాసిటి కేసుల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి



2లో...

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలోని ఎస్సి,ఎస్టిలకు సంబంధించిన అట్రాసిటి కేసులను త్వరితగతిన పరిష్కరించి,బాధితులకు సత్వర న్యాయం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పి రాహుల్ హెగ్డే సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం సమీకృత కార్యాలయంలో ఎస్సిఎస్టి వర్గాలకు సంబంధించిన అట్రాసిటి కేసులపై జిల్లా విజలెన్స్ మానిటరింగ్ కమిటి సమీక్ష సమావేశం నిర్వహించారు.



2వ పేజీలో...

## వివాహయేతర సంబంధం ఖరీదు

# ఆరు నిండు ప్రాణాలు

ప్రభాతవార్త, ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో: వివాహేతర సంబంధం కారణంగా ఆరు నిండు ప్రాణాలు సజీవ దహనం అయ్యాయి.

- అక్రమ సంబంధమే అసలు కారణమా?
- చుట్టపు చూపుగా వచ్చి చిన్నారులతో సజీవ దహనం

# మున్సిపల్ వ్యవస్థ గాడిలో పడేనా..?

మొదటి పేజీ తరువాయి...

మున్సిపల్ పాలకవర్గం దీనికి కారణలు ఏమిటని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వాస్తు చూసి గోడలు, తదితరాలు మార్చినప్పటికి ఎలాంటి మార్పులు రావడం లేదు.ఈ కమీషనర్‌లపై ఎవరు ఏ విషయమై ఒత్తిడి తీసుకువస్తున్నారో ఎవరికి అంతు పట్టడం లేదు. కొద్ది నెలల క్రితమే భాధ్యతలు చేపట్టిన గంగాధర్ ఉన్న కొద్ది కాలం భాద్యతగానే పని చేసినప్పటికీ అతనిపై పాత పైళ్లపై సంతకాలు పెట్టాలని ఒత్తిడి వచ్చినట్లు అంతేకాకుండా రాంబజార్ ప్రాంతంలో ఓ భవనం అనుమతి విషయమై ప్రజా ప్రతినిధుల వద్ద నుండి తీవ్ర ఒత్తిడి రావడంతో కొద్ది రోజులు సెలవు పెట్టిన అనంతరం కార్యాలయానికి రాగానే పాత పైళ్లపై సంతకాల ఒత్తిడిల భరించలేక, కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ మకరందం డిజిల్, లేబర్, కాంట్రాక్ట్ ఉద్యోగులు నియమకం తదితర విషయాలపై ఆరోపనలు రాగా వాటికి సంభందించిన పైల్స్ పరిశీలిస్తామని తెలుపడంతోనే అందులో అనేక అవక తవకలు జరిగాయని తెలిసి బదిలిపై వెళ్లినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.కాగా కొద్ది రోజులు కమీషనర్ స్థానం కాలిగా ఉండగా జనన, మరణ దృవపత్రాలు, ఇంటి అనుమతులు, డిజిల్, లేబర్ తదితర కార్యాలయ పనులు అనేకంగా పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో అనుబవాగ్యులైన కమీషనర్ భాద్యతలు చేపడితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని కౌన్సిలర్స్ మద్య చర్చలు జరిగినట్లు సమాచారం. కాగా అదనపు కలెక్టర్ మకరందంకు ఇంచార్జి కమీషనర్‌గా భాద్యలు అప్పగిస్తే బాగుంటుందని కాని ఎలాంటి అనుభవం లేదని అతనికి ఇవ్వలేదని తెలిసింది. కాగా కొందరు కౌన్సిలర్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసి జిల్లా సంక్షేమ శాఖలో అధికారిగా పని చేస్తున్న బోనగిరి నరేష్‌ను మున్సిపల్ కమీషనర్‌గా నియమించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసినట్లు తెలిసింది. దీంతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ రవితోని మాట్లాడి బోనగిరి నరేష్‌ను కమీషనర్‌గా నియమించాలని కోరడంతో కలెక్టర్ జి రవి అంగీకరించి మున్సిపల్ కమీషనర్‌గా భాద్యతలు చేపట్టాలని ఉత్తర్వ్యులు జారి చేసినట్లు సమాచారం. జిల్లా పశు సంవర్ధక శాఖలో ఎడిగా పనిచేస్తున్న నరేష్,జిల్లా సంక్షేమ శాఖలో అధికారిగా భాద్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా గతంలో మంత్రి రత్నాకర్ రావు, కరీంనగర్ ఎంపి పోన్నం ప్రభాకర్ దగ్గరా పిఏగా పనిచేసిన అనుభవం ఎంతగానో ఉన్నది.జగిత్యాల నివాసి కాబట్టి ఈ ప్రాంతంపై పట్టు ఉన్నదని భావించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కలెక్టర్ జి రవిలు నమ్మకంగా ఉండే నరేష్‌ను జగిత్యాల మున్సిపల్ కమీషనర్‌గా నియమించినట్లు తెలిసింది.

**జగిత్యాల మున్సిపల్‌ను గాడిలో పెట్టేనా.....?**

జగిత్యాల పురపాలక సంఘం గత మూడు సంవత్సరాల నుండి అనేక కారణాలతో కమీషనర్‌లు పూర్తిస్థాయిలో భాద్యతలు నిర్వర్తించలేక మద్యలోనే పోయిన విషయం తెలిసిందే.కాగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన బోనగిరి నరేష్ గతంలో పాత కమిషనర్‌లు సమస్యాత్మకంగా ఉన్న పైళ్లపై సంతకాలు పెట్టలేదన్న విషయం తెలిసిందే. కానీ భాద్యతలు చేపట్టిన కమీషనర్ నరేష్ పాత పైల్లపై సంతకాలు పెట్టుతాడా,డిజిల్ సమస్యను పరిష్కరిస్తాడా,హరితహరం,లేబర్ హాజరు పట్టిక సమస్యలను, అంతే కాకుండా జవాన్‌ల, కాంట్రాక్టర్ల, ఆటోలు, వాహనాల అలాగే అధికార పార్టీ కౌన్సిలర్ల మద్య రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల సమస్యల ఇలా అనేక సమస్యలతో సతమతమవుతున్నా మున్సిపాలిటీని గాడిలో పెడుతాడా వెచిచూడాల్సి ఉంది.

**అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారంతోని పట్టణాభివృద్ధి**
**బోనగిరి నరేష్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్**



జగిత్యాల మున్సిపల్‌లో అనేక మంది కమీషనర్‌లు వచ్చిన కొంత కాలానికే బదిలపై వెల్లుచున్న విషయం,మున్సిపల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. స్వగ్రామం జగిత్యాల,అంతే కాకుండా ఇతర అనేక ప్రభుత్వ శాఖలలో పనిచేసిన అనుభవం ఉన్నది, కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిదుల సహకారంతో జగిత్యాల మున్సిపల్‌లో ఉన్న సమస్యను పరిష్కరిస్తానని,అందరిని సమన్వయం చేసుకోని అవినీతిని ప్రక్షాళన చేస్తానని,మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.

---

# మన ఊరు-మన బడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

**- జిల్లా కలెక్టర్ రవి**

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా చేసి నెలఖరిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి ఆధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని మేడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న మన ఊరు-మన బడి పనులను, తరగతి గదులను ఆర్డీఓ వినోద్‌కుమార్, తహసీల్దార్ నడిమెట్ల సత్యనారాయణలతో కలిసి పరిశీలించి విదార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనులను డిసెంబర్ 31లోగా అన్ని హంగులతో సిద్ధం చేయాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ కింద చేపట్టిన ప్రహరీలు, కిచెన్ షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు ఇతర పనులన్నింటిని పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అందంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి ఆర్ఐ-1 తిరుపతి, ఉపాధ్యాయులు నాంపల్లి శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

# వివాహేతర సంబంధం ఖరీదు ఆరు నిండు ప్రాణాలు

మొదటి పేజీ తరువాయి...

స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి మండలం గుడిపల్లిలోని వెంకటాపూర్‌లో నివాసముంటున్న మాను శివయ్య(50), అతని భార్య రాజ్యలక్ష్మి పద్మ(45),ఆర్కే5 గనిలో మైనింగ్ సర్దార్‌గా పని చేస్తున్న శనిగారపు శాంతయ్య, పద్మ అక్క కూతురు మౌనిక(25), మౌనిక ఇద్దరు కుమార్తెలు ప్రశాంతి (4), హిమబిందు (1), మంటల్లో చిక్కుకొని అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. శివయ్య భార్య పద్మకు, సింగరేణి కార్మికుడు శనిగారపు శాంతయ్యకు గత కొంత కాలంగా వివాహేతర సంబంధం ఉన్నట్లు స్థానికులు తెలిపారు. వారు ముగ్గురు కొంతకాలం నుండి కలిసి ఉంటున్నారని, ఆ విషయంలోనే శాంతయ్యకు, అతని కొడుకులు మధ్య జరిగిన గొడవ అగ్ని ప్రమాదానికి దారితీసిందని పేర్కొన్నారు. వారంతా నిద్రిస్తున్న సమయంలో ఇంటి చుట్టూ పెట్రోల్ పోసి, వారంతా బయటికి రాకుండా గడియ పెట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి నిప్పంటించారు.

**అక్రమ సంబంధమే అసలు కారణామా..:** పద్మ, శాంతయ్యకు ఉన్న వివాహేతర సంబంధంమే సజీవ దహనానికి అసలు కారణం. శాంతయ్య తన కుటుంబానికి దూరంగా ఉంటూ పద్మతోనే కలిసి ఉంటున్నాడు. తన తండ్రి ఇంటికి రాకపోవడం వల్లనే ఆవేశంతో తన కుమారులే ఈ పని చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. శాంతయ్య ఆస్తిలో వాటా కావాలని పద్మ కోర్టుకు సైతం వెళ్లిందని బంధువులు చెప్తున్నారు.

**పదిపదిహేను రోజుల కిందటే హత్యాయత్నం..:** దీనికి సంబందించిన విషయంలో శాంతయ్య కుటుంబ సభ్యులు నిత్యం ఆయనను నిలదీశారు. శాంతయ్య భార్య ఆయన పనిచేస్తున్న గనిపైకి వెళ్లి అక్కడ కూడా గొడవ చేసింది. శాంతయ్యపై కొద్ది రోజుల కిందట హత్యయాత్నం చేయగా, దాని నుంచి కూడా తప్పించుకున్నట్లు సమాచారం. ఇలాంటి సందర్భాల్లో ఆ ఘటన విషయంలో పోలీసులు శాంతయ్య కుటుంబసభ్యులను అనుమానిస్తున్నారు. పద్మ పై సైతం దాడి చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఘటన స్థలంలో ఓ ఆటోలో కారంపొడి లభించింది.

**ఉద్యోగం, పొలాల కోసం జరిగిన గొడవలే కారణామా..:** సింగరేణిలో మైనింగ్ సర్దార్‌గా పనిచేస్తున్న శాంతయ్య మరో రెండేళ్లలో రిటైర్ కానున్నారు. ఆ ఉద్యోగం పద్మ సంబంధికులకు ఇస్తారని శాంతయ్య కొడుకు భావించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే వారు శాంతయ్యను నిలదీసినట్లు తెలుస్తుంది. శాంతయ్య స్వస్థలం అయినా లక్షెట్టిపేట మండలం ఊత్కూరులో పొలాలు ఉన్నాయి. అవి కుడా తమ పేరిట రాయాలని గొడవ పడినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే శాంతయ్య కుటుంబ సభ్యులే హత్య చేసి ఉంటారని అందరు భావిస్తున్నారు.

**చుట్టను చూపుగా వచ్చి తల్లి, పిల్లల మృత్యువాత..:** కోటపల్లి మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన మౌనిక భర్త గత సంవత్సరం కరోనాతో చనిపోయాడు. తనకు తల్లిదండ్రులు కూడా లేరు. ఈ నేపథ్యంలో కొండంపేటలో నానమ్మ గడ్డం పోసక్క, అన్నయ్య ప్రశాంత్‌లతో కలిసి ఉంటుంది. తన తల్లి సోదరి అయిన పద్మ ఇంటికి తరచూ వస్తూ వెళ్తుండేది. రెండు రోజులు కిందటే మౌనిక సోదరి స్వప్న వద్ద ఎన్టిపిసిలో ఉంది. పద్మ భర్త శివయ్య తన పిన్నికి ఆరోగ్యం బాగొలేందంటూ మౌనికను పద్మ ఇంటికి తీసుకువచ్చాడు. చుట్టం చూపుగా వచ్చిన పద్మతో పాటు ఆమె పిల్లలు ఇద్దరూ ఈ ఘటనలో మృత్యువాత పడ్డారు. దీంతో అటు తల్లిదండ్రులు లేక,భర్త లేకపోడంతో పాటు పద్మతో సహా చిన్నారులు మృత్యువాత పడటంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అభంశుభం తెలియని చిన్నారులను తలుచుకొని బంధువుల శోకాలు మిన్నంటాయి. సంఘటన స్థలానికి మంచిర్యాల డీసీపీ అఖిల్ మహజన్, మంచిర్యాల ఏసీపి తిరుపతిరెడ్డి, జైపూర్ ఏసీపి నరేందర్ చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం డీసీపి మాట్లాడుతూ 16 ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేస్తున్నామని, ఫోరెన్సిక్, అగ్నిమాపక, ఎలక్ట్రికల్ తదితర డిపార్ట్‌మెంట్ల అధికారులు వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రమాద ఘటనపై పూర్తి నివేదిక వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని,దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. మృతుడు శాంతయ్యకు భార్య సుజన, కుమార్తె మౌనిక, ఇద్దరు కుమారులు రాజ్ కుమార్, దీపక్ ఉన్నారు. మృతురాలు పద్మకు కుమారుడు సందీప్,కుమార్తె స్వరూప ఉన్నారు. మంటల్లో కాలిపోయిన శవాలను ఒక్కొక్కటిగా బయటకు తీశారు. హాస్పిటల్‌కి తరలించే పరిస్థితి లేకపోవడంతో అక్కడికక్కడే సంఘటన స్థలంలోనే శవ పంచానామన్ని నిర్వహిస్తామని డాక్టర్లు తెలియజేశారు.

---

# అట్రాసిటి కేసుల సత్వర పరిష్కరంపై దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి...



ఆట్రాసిటి కమిటి సభ్యులు జిల్లాలో పెండింగ్ ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.కొన్ని కేసుల పరిష్కరంలో జాప్యం జరుగుతుందని కలెక్టర్,ఎస్పిల దృష్టికి తీసుకొచ్చారు.కొన్ని పోలీసు స్టేషన్‌లో అట్రాసిటి కింద ఫిర్యాధు చేసినా వెంటనే కేసు నమోదు చేయడం లేదని తెలిపారు.ఈ విషయంలో వెంటనే దృష్టి సారించాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సి,ఎస్టిలకు సంబంధించిన అట్రాసిటి కేసులను త్వరితగతిన పరిష్కారంకు కృషి చేస్తున్నామని తెలిపారు.మరింత వేగంగా కేసుల పరిష్కరం అయ్యేల ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.మండల తహశీల్దార్ అధ్వర్యంలో ఎస్సి,ఎస్టి అధికంగా ఉన్న గ్రామంలో కాలనీలో పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం నిర్వహించేలా చూస్తున్నామన్నారు.ఎస్సి,ఎస్టిలకు, సంబంధించి,ఏమైన పెండింగ్ సమ్యసులుంటే తమ దృష్టికి సభ్యులు తీసుకురావాలన్నారు. ఎస్పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పోలీసు స్టేషన్లలో అట్రాసిటి కింద ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ చేస్తున్నామన్నారు.అలసత్వం చేయకుండా విచారణ చేపడుతున్నామని,పోలీస్ స్టేషన్‌లో స్పందించకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.కేసుల సత్వరం పరిష్కరం అయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్,ఇంచార్జి డిఆర్‌డివో శ్రీనివాస్‌రావు,వేములవాడ అర్డివో పవన్ కుమార్,జిల్ల ఎస్పి సంక్షేమ అధికారి మోహన్ రెడ్డి, గిరిజనాభివృద్ధి శాఖ అధికారి గంగారాం, సభ్యులు తిరుపతి నాయక్, దేవనంద్, బాల్‌రాజ్, ఈశ్వర్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

---

# ధనుర్మాసం పరమ పవిత్రం

మొదటి పేజీ తరువాయి...

విష్ణ ఆలయాల్లో ఉదయం పూట అర్చనలు చేసి నివేదనలు చేసి వాటిని పిల్లలకు పంచుతారు. దీనిని బాలభోగ అని పిలుస్తారు. ధనుర్మాసం అంటే దివ్య ప్రార్ధనకు అనువైన మాసం అని అర్ధం. ధను అనగా దేని కొరకు ప్రార్ధించడమో అనే అర్ధం. ఆండాళమ్మ పూజ, తిరుప్పావై పఠనం, గోదా కళ్యాణం ప్రసాదాలు మొదలైనవి ద్రావిడ దేశ సంప్రదాయమే అని పెద్దలు చెబుతారు. తిరుమలలో ధనుర్మాసం నెల రోజులు సుప్రభాతం బదులు తిరుప్పావై గానం చేస్తారు. సహస్రనామార్చనలో తులసీదళాలకు బదులుగా బిల్వ పత్రాలను ఉపయోగిస్తారు. శయన బేరంగా ఈ ధనుర్మాసంలో రజిత శ్రీ కృష్ణస్వామిని అర్చిస్తారు.

బ్రహ్మ ముహూర్తంలో పారాయణం... ఈ ధనుర్మాసంలో ఉభయ సంధ్యలో ఇల్లు శు భ్రం చేసి దీపారాధన చేయడం వలన మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుంది. దరిద్రం దూరం అవుతుంది. ఈ మాసంలో ప్రతి రోజు బ్రహ్మ ముహూర్తంలో పారాయణం చేసిన వారు దైవానుగ్రహానికి పాత్రులగుట తథ్యమని శాస్త్ర వచనం. సాక్షాత్ భూదేవి, అవతార మూర్తి అయిన అండాల్ రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై. ద్రావిడ భాషలో తిరు అనగా పవిత్రమైన, పావై అనగా వ్రతం. త ప్రబంధం అని అర్ధం. వేదాల, ఉపనిషత్తుల సారమే తిరుప్పావై అని మన పూర్వాచార్యులు ప్రస్తుతించియున్నారు. ఉపనిషత్తులే గోదాదేవి నోట సర ్వ సులభరీతిలో వెలువడినాయని, తిరుప్పావై మహావిష్ణు పాద పద్మాలను అందుకోవడానికి మార్గదర్శకాలని చెప్పబడింది. ఈ మాసంలో విష ్ణువును మధుసూదనుడు అనేఊ పేరుతో పూజించి మొదట పదిహేను రోజులు చక్కెర పొంగలి, లేదా పులగం స్వామికి నైవేద్యంగా సమర్పించాలి. తరువాతి పదిహేను రోజులు దద్ధోజనం అర్పించాలి.పెళ్లీడు అమ్మాయిలు తమ ఇళ్ల ముందు ముగ్గులు, గొబ్బిళ్లతో పూజలు చేయడం వలన కోరిన వరుడు లభిస్తాడు. గోదాదేవి మార్గళి వ్రతం పేరుతో విష్ణువును ధనుర్మాసమంతా పూజించింది.

శ్రీ కృష్ణుడికి తులసిమాల...ప్రతి రోజు ఒక పాశురంలో స్వామిని కీర్తించేది. ఈ వ్రతం వల్ల మోక్షం సిద్ధిస్తుంది. శ్రీ కృష్ణుని ధనుర్మాసం నెల రోజులు తులసి మాల సమర్పించే యువతులకు నచ్చిన వరుడితో వివాహం జరుగుతుంది. ధనుర్మాస వ్రతం దీని గురించి మొదట బ్రహ్మదేవుడు నారద మహర్షికి వివరించినట్లు పురాణ కథనం. ధనుర్మాస వ్రతానికి సంబంధించిన అంశాలు బ్రహ్మాండ, ఆదిత్య పురాణాల్లో, భాగవతంలో, నారాయణ సంహితలో కనిపిస్తాయి. వ్రతం ఆచరించుకోవాలనుకునే వారు శక్తి మేరకు విష్ణు ప్రతిమను తయారు చేయించి పూజా గృహంలో ప్రతిష్టించుకోవాలి. ప్రతి రోజు సూర్యోదయానికి ముందు లేచి స్నానాధికాలు ముగించాలి. తులసీదళాలు, పూలతో అష్టోత్తర సహస్రనామాలతో స్వామిని పూజించి నైవేద్యం సమర్పించాలి. ఈ నెల రోజులూ విష్ణు కథలను చదవడం, తిరుప్పావై పఠించడం చేయాలి. నెల రోజులు చేయలేని వారు పదిహేను రోజులు, 8 రోజులు లేదా కనీసం ఒక్క రోజైనా ఆచరించవచ్చు. బ్రహ్మచారికి దానమిస్తూ ఈ శ్లోకం పఠించి ఆశీస్సులు పొందాలి.

శ్లోకం: మధుసూదన దేవేశ ధనుర్మాస ఫలప్రదా, తవ మూర్తి ప్రధానేన మమసంతు మనోరధా ధనుర్మాస వ్రతం చేయడం వల్ల ఇహలోక సుఖాలు, పరలోక మోక్షం పొందుతారు. ఆత్మ, పరమాత్మను చేరడానికి ఉపకరించేదే ధనుర్మాస వ్రతం. ప్రాచీన కాలం నుండి భారతీయులందరూ ఈ వ్రతాన్ని ఆచరిస్తున్నారు. భక్తి మార్గం చేత భగవంతున్నీ సులభంగా వశపర్చుకోవచ్చని నిరూపించిన ఆరాధన తపస్విని గోదాదేవి తన పాశురాలో చివరి పాశురంలో సూచించిన విధంగా ఈ తిరుప్పావై పారాయణ చేసి వారికి తిరుప్పావై గాన శ్రవణం చేసిన వారికి ఆయురారోగ్య అష్టైశ్వర్య ముక్తి ప్రదాయం కాగలదని ఆశిద్దాం.

# మద్యాహ్న భోజనంలో పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందించాలి

## పేరెంట్స్ కమిటీ సమావేశంలో జడ్పీటీసీ గీకురు రవీందర్



చిగురుమామిడి, ప్రభాతవార్త

మాడల్ స్కూల్లో విద్యార్థులకు అందించే మద్యాహ్న భోజనంలో, పౌష్టికాహారంలో భాగంగా ఇచ్చే కోడిగుడ్లు ఇవ్వడం లేదనే విషయాన్ని తల్లిదండ్రులు శనివారం రోజున చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మాడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లో తమ దృష్టికి తీసకువచ్చినట్లు మీటింగ్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లో జడ్పీటీసీ గీకురు రవీందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతినెల జరిగే పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు కచ్చితంగా హాజరు కావాలని, మద్యాహ్నభోజన నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, వహిస్తే ఉపేక్షించేది లేదని, స్కూల్‌లోని వాటర్ ప్లాంట్‌ను వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. ఇతర మేజర్ సమస్యలైన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణం, విద్యుత్ లైట్ల బిగింపు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళి పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని జడ్పీటీసీ హామీ ఇచ్చారు. స్కూల్‌లో జరిగే ప్రతి పేరెంట్స్ మీటింగ్‌కు స్థానిక ప్రజాప్రతి నిధులతో బాటు, మండల ఉన్నత ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి వారి సహాయ సహకారాలు కూడా తీసుకోవాలని జడ్పీటీసీ ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పూదరి అరుణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబాను తరలిస్తు పడ్డుబడ్డ ఇద్దరు వ్యక్తులు

### - 6లీటర్ల నాటుసారా స్వాధీనం

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట గ్రామంలో గుడుంబా విక్రయించటానికి ఇద్దరు వ్యక్తులు మోటరు సైకిల్‌పైన అక్రమంగా గుడుంబాను తరలిస్తుండగా మంథని పెట్రోల్ బంక్‌వద్ద ఎక్సైజ్ సిబ్బంది పట్టుకున్నారని ఎక్సైజ్ సిఐ గురువయ్య తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం శనివారం తమకు వచ్చిన సమాచారం మేరకు పెట్రోల్‌బంక్ వద్ద తమ సిబ్బంది రూట్ వాచ్‌చేస్తుండగా బేగంపేట గ్రామం నుండి బోయినిపేటకు అక్రమంగా గుడుంబాను తరలిస్తున్న ద్విచక్రవాహాన్ని పట్టుకున్నారని ఆయన తెలిపారు. రాచకొండ రాజేందర్, రాచకొండ సంగీతల వద్ద 6లీటర్ల గుడుంబా దొరికిందన్నారు. వీరివద్ద నుండి గుడుంబాను స్వాధీనంచేసుకుని వాహానాన్ని సీజ్ చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐ గురువయ్య మాట్లాడుతూ నాటుసారా గుడుంబా తయారు చేసిననా విక్రయించినను చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ దాడిలో ఎస్సై సాయిరాం, సిబ్బంది హరీశ్, శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## ఈనెల 21న మున్నూరు కాపుల చైతన్య యాత్ర

మంథని - ప్రభాతవార్త



మున్నూరు కాపులను చైతన్యపర్చటానికి రాష్ట్ర వ్యాప్త పర్యటలో భాగంగా ఈనెల 21న మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య ఆధ్వర్యంలో కాపుల చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు కాపు సంఘం నాయకులు తెలిపారు. ఈనెల 21 న రాష్ట్ర అద్యక్షుడు మంథనికి వస్తున్న సందర్భంగా సూరయ్యపల్లి గ్రామ శివారునుండి మంథని పట్టణం లోని మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్ వరకు బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం సభ ఉంటుందని వారు తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని మున్నూరు కాపు కులస్తులు హాజరై విజయవంతం చేయాలని మున్నూరుకాపు సంఘం నియోజకవర్గం కన్వీనర్ ఆకుల కిరణ్, మండల కన్వీనర్ కండె రమేశ్, కాపు భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ ఐలి సత్యనారాయణ, కోకన్వీనర్లు బర్ల సంపత్, మోత్కూరి శ్రీనివాస్, గౌరవ సలహాదారులు ఇనుముల సతీష్, పుప్పాల తిరుపపతి, ఎడ్ల సదాశివ్ తెలిపారు.

## విద్యార్థిని అదృశ్యం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన బైరి సౌమ్య అనే విద్యార్థిని అదృశ్యమైనట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. సౌమ్య వెంకట్రావుపల్లె రూసో బీఈడీ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్నదని ప్రతిరోజులాగే కాలేజీకి వెళ్లిన సౌమ్య ఇంటికి తిరిగి రాలేదని తండ్రి బాబు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రేపు మంథనిలో ప్రభుత్వ క్రిస్‌మస్ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం స్థాయి క్రిస్‌మస్ వేడుకలను ఈనెల 19న మంథని పట్టణంలో అధికారికంగా నిర్వహించబడుతుందని క్రిస్‌మస్ సెల బ్రేషన్ కమిటీ అద్యక్షుడు వల్లూరి ప్రభాకర్ తెలిపారు. ఈనెల 19 సోమవారం మంథని పట్టణంలోని గాంధీచౌక్‌లో క్రిస్‌మస్ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన క్రైస్తవులకు ఉచితంగా దుస్తులు ప్రభుత్వం పరంగా పంపిణీచేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమానికి మంథని నియోజకవర్గం ఫాస్టర్లు, సంఘం పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కార్మికులకు ఏరియాల్స్ చెల్లించాలి-ఆకుల

రామగిరి, డిసెంబర్17, ప్రభాతవార్త

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని పని చేస్తున్న సిమ్మింగ్‌పూల్‌లోని, హౌస్‌కీపింగ్ కార్మికులకు వెంటనే ఏరియాల్స్‌ను చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న శనివారం డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే సింగరేణి సంస్థ ఆర్జీ3లోని ఏరియాలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న హౌస్‌కీపింగ్ కార్మికులకు 2021నుంచి రావాల్సిన ఏరియాల్స్‌ను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏరియాలోని సిమ్మింగ్‌పూల్, హౌస్‌కీపింగ్ కార్మికులకు చెల్లించాల్సిన ఏరియార్స్ ఇప్పటి వరకు చెల్లించలేదని అన్నారు. వెంటనే వారికి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని జీయంకు వినతిపత్రంను ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## మాలలు రాజకీయంగా ఎదగాలి

### - రాష్ట్ర అద్యక్షుడు పిల్లి సుధాకర్

మంథని రూరల్ - ప్రభాతవార్త



మాలల హక్కుల కోసం ప్రతి మాల రాజకీయంగా ఎదగాలని మాల మహానాడు రాష్ట్ర అద్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. శనివారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలల్లో మాలలకు అన్యాయం జరుగుతుందన్నారు. దళిత బంధు సైతం మాలలకు అందటంలేదన్నారు. రాజ్యాంగమే మాలలకు రక్షణ కవచమని రాజ్యాంగం పైన చేస్తున్న కుట్రలను రాజకీయ పార్టీలు మానుకోవాలన్నారు. రాష్ట్రంలో మాలలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు మంథని ప్రాంత నూతన కమిటిని ఆయన ప్రకటించారు. ఈ కార ్యక్రమంలో మంథని డివిజన్ కన్వీనర్ ఎరుకుల రమేశ్‌బాండు, మండల కన్వీనర్ జంజర్ల రాజు, సోషల్‌మీడియా డివిజన్ కన్వీనర్ గొర్రెంకల సురేశ్ నాయకులు ఎరుకల ప్రవీణ్, ఆర్ల లింగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## తీన్మార్ మల్లన్న టీంను అడ్డగింత

రామగిరి, డిసెంబర్17, ప్రభాతవార్త

మండలంలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టులోని కార్మికులను కలిసి మాట్లాడటంకు శనివారం ఉదయం వెళ్ళిన తీన్మార్ మల్లన్నతో పాటు టీం సభ్యులను సింగరేణి ఎస్‌అండ్‌పిసీ సెక్యూరిటీ సిబ్బంది, పోలీసులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సెంటీనరీకాలనీలో శుక్రవారం రాత్రి చేపట్టిన పాదయాత్ర (వాహన యాత్ర)లో చౌరస్తాలో మాట్లాడిన తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్‌కుమార్) కమాన్‌పూర్‌లో చేపట్టావల్సిన యాత్రను రాత్రి సమయం కావడంతో విరమించుకున్నారు. ఈ క్రమంలో రాత్రి కాలనీలోని సాయిరాం గార్డెన్‌లో తీన్మార్ మల్లన్నతో పాటు టీం సభ్యులు నిద్ర చేశారు. శనివారం వేకువజామున అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టులోని కార్మికులను కలిసి మాట్లాడటంకు వెళ్తున్న క్రమంలో ఏఎల్‌పి స్టీల్ బ్రిడ్జి వద్ద సింగరేణి ఎస్‌అండ్‌పిసీ సెక్యూరిటీ సిబ్బంది, పోలీసులు టీంను అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య కాసేపు చర్చలు జరిగాయి. అయినప్పటికీ టీం సభ్యులను గని ప్రాంతంలోకి అనుమతించలేదు. దీంతో ఆయనతో పాటు టీం సభ్యులు వెనుదిరిగి కమాన్‌పూర్ మీదుగా పాదయాత్ర (వాహన యాత్ర)గా వెళ్లారు.

## ఇటుకబట్టీలను వెంటనే తొలగించాలి

### -తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మడిపల్లి చక్రపాణి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

ఇల్లందకుంట మండల పరిధిలో గల ఇటుకబట్టీలను వెంటనే తొలగించాలని తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం ఇల్లందకుంట మండల అధ్యక్షులు మడిపల్లి చక్రపాణి డిమాండ్ చేశారు. ఈ ఇటుకబట్టీల నుండి వెలువడుతున్న కాలుష్యం వలన రోడ్డుపై వచ్చే పోయే వారు, ఇల్లందకుంట ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంతేకాకుండా పెట్రోల్‌బంక్‌కు అతి తక్కువ దూరంలో ఉన్నందున ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉంది కాబట్టి అధికారులు ఈ విషయంపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం తరపున డిమాండ్ చేస్తూ మండల తహసీల్దార్ టి.మాధవికి వినతిపత్రం అందించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పొడేటి వేణు, నాయకులు మరపల్లి చక్రపాణి, రాచపల్లి సాగర్, మోలుగూరి రాజేందర్, రామంచ రాకేష్, రావుల పరుశురాములు, రాం శివ, నరేష్, కుమార్, సతీష్, రవి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసుకుని ఆర్థికంగా ఎదగాలి

### - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



కష్టపడి పనిచేసుకుని ప్రతి ఒక్కరు ఆర్తికంగా ఎదగాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం ఆయన మంథని పట్టణంలోని ప్రధాన రహాదారుల్లో పాదయాత్ర నిర్వహించి పలువ్యాపార సంస్థల యజమానులతో మాటా్లడారు. అదేవిధంగా ఇటీవల వరదల అనంతరం వ్యాపారాలు ఏవిధంగా సాగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. గాంధీచౌక్‌లో రాష్ట్రపతి హోటల్‌తో పాటు అంబేద్కర్ చౌరస్తాలో పలువ్యాపార సంస్థల వారితో ఆయన మాట్లాడారు. వృత్తి వ్యాపారాలు చేసుకునే వారు కష్టపడి పనిచేసుకోవాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, రావికంటి సతీష్, ముస్కుల సురేందర్‌రెడ్డి, మంథని సురేశ్, పోలు శివ, అలీం, తదితరులు ఉన్నారు.

# పరిస్థితులను తట్టుకుంటూ మహిళలు ముందుకెళ్లాలి

**-ఎన్‌టిపిసి అడిషినల్ మేనేజర్**

*రామగిరి, డిసెంబర్17, ప్రభాతవార్త*



మారుతున్న పరిస్థితులతో పాటు నిత్యం ఎదురైయ్యే పరిస్థితులను తట్టుకుంటు ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని ఎన్‌టిపిసి అడిషినల్ మేనేజర్ హెచ్‌ఆర్ విజయ లక్ష్మి మురళీధరన్ శనివారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సెంటీనరీకాలనీలో గల మంథిని జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళ సాధికారత అనే అంశంపై కార్యక్రమంను నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎన్‌టిపిసి అడిషినల్ మేనేజర్ విజయలక్ష్మి మాట్లాడారు. మారుతున్న పరిస్థితులతో పాటు నిత్యం ఎదురైయ్యే పరిస్థితులను తట్టుకునే విధంగా మహిళలు మారాలన్నారు. అదే విధంగా తాను చిన్నతనంలో ఎదుర్కొన్న వివిధ కష్టాలను విద్యార్థులకు కండ్లకు కట్టినట్టు వివరించారు. ఎన్ని గడ్డు పరిస్థితులు ఎదురైన విలువలు, నీతి, నైతికతతను మర్చి పోకుండా ముందుకెళ్లాలన్నారు. ఇవన్నీ సాధ్య మౌవాలంటే మహిళ అనే భావనను ప్రతి ఒక్కరు మహిళ మర్చిపోయినప్పుడే ఎలాంటి గమ్యయాలు సులువుగా చేరు కోవచ్చు అన్నారు. ప్రసుత్తం ఇంజ నీరింగ్ పూర్తిచేసిన మహిళల్లో 20శాతం మంది మహిళలు మాత్రమే వివిధ ఉద్యోగాలు చేయడం శోచ నీయమని అన్నారు. ప్రసుత్త మహిళలు రాబోయ్యే రోజుల్లో ఉద్యోగాలు చేసే సంఖ్యా పెరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధతో చదవుతూ మేధస్సను పెంపొంది ంచుకోని అత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిపిసి అసిస్టెంట్ మేనేజర్ హెచ్‌ఆర్ కెవిఎం కె.శ్రీనివాస్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి, మహిళ అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులున్నారు.

## మానవతను చాటుకున్న దంపతులు

*చొప్పదండి ప్రభాతవార్త:*



చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణ పనులలో తమిళనాడుకు చెందిన ముఖ్య మేస్త్రీ సుబ్రహ్మణ్యం ఆలయ నిర్మాణ పనులలో చూపిన ప్రతిభ పాటవాలను చూసి హైద్రబాద్‌కు చెందిన నల్ల కళావతి రాంరెడ్డి దంపతులు మానవతాను చాటుకున్నారు. ఆలయ నిర్మాణం పనులు మొదటి దశలో ఉన్నప్పుడు వారు ఆకలికి అలమటించి ఆలయ పనులలో ఆలసత్వం లేకుండా పనులు చేసి వారు దైవభక్తిని చాటుకోగా నల్ల కళావతి రాజిరెడ్డి దంపతులు వారికి ఆర్థిక చేయుతను అందించి అండగా నిలిచారు. ఈ మేరకు వారి స్థితిగతులను ప్రతిష్ట సమయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు తెలుపగా వారు ఐదువేల రూపాయల నగదును సుబ్రహ్మణ్యం సత్య దంపతులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్బంగా ఆలయంలో ఉన్న భక్తులు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్, శైలజ, పలువురు భక్తులు ఆలయ నిర్వహకులు పాల్గోన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్లకై గ్రౌండ్ పరిశీలన

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్లకై శనివారం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంను ఎస్‌ఓటూజిఎం అబ్దుల్ సలీం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 23న స్టేడియంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పనులపై సంబంధిత అధికారులతో మాట్లాడి స్టేట్ డెకరేషన్, వివిధ రకాల విభాగాల కోసం స్టాల్స్ ఏర్పాటు, అతిథులకు కుర్చీల ఏర్పాటు చేయడం, షామియానాలు, మంచి నీటి ఏర్పాటు, పవర్ సప్లయి తదితర వియాలపై మాట్లాడారు. పండగ వాతావరణం తలపించే విధంగా ఏర్పాట్లు ఉండాలని ఎస్‌ఓటూజిఎం సలీం అన్నారు. ఈ సమావేశంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జెఇ సివిల్ రాధాక్రిష్ణ తదితరులున్నారు.

## బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామ పంచాయితి కార్యాలయంలో గ్రామస్థాయి బాల పరిరక్షణ కమిటిలను ఏర్పాటు చేసిన అనంతరం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐసిపిడిఎస్ అధికారి కవిత పాల్గోని మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనతో పాటు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాద్యత అని అన్నారు. అనంతరం సర్పంచ్ తొట్ల గంగమల్లయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితికార్యదర్శి ఏ. పద్మలత, ఆశ వర్కర్ పి. శారద, ఎఎన్‌ఎం బి. రాజేశ్వరి, ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, ఎంపిటిసి కూకట్ల తిరుపతి, విద్యా కమిటి చైర్మెన్ మావురం మల్లికార్జున్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్ తొట్ల సుజాత తదతరులు పాల్గోన్నారు.

## ఫలించిన అధిష్ఠానం మంతనాలు

**- నామినేషన్ ఉపసంహరించుకున్న మెరుగు హన్మంత్‌గౌడ్**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, మెరుగు హన్మంత్‌గౌడ్ ఇరువురు నాయకులు సెస్ డైరెక్టర్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. కాగా పార్టీ అధిష్టానం మట్ట వెంకటేశ్వర్‌రెడ్డిని బలోపేతం చేస్తున్నట్లు శనివారం రోజున ప్రకటించగా రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాల మేరకు జిల్లా నాయకత్వం మెరుగు హనుమంత్‌గౌడ్ వారి అనచురులతో చర్చలు జరిపి బుజ్జగించడంతో హన్మంత్‌గౌడ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. కాగా జరిగిన పరిణామాలతో కొందరు కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు.

## సెస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కనకయ్య

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి సెస్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బోయినపలి ్ల మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనకయ్యను బరిలో నిలిపారు. బోయినపల్లి డైరెక్టర్ స్థానం ఎస్సీకి రిజర్వ్ కావడంతో కనకయ్య బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరి చందుర్తి నుండి పోటీలో నిలిచారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## కొనసాగతున్న పౌష్టికాహారం పంపిణీ

*రామగిరి, డిసెంబర్17, ప్రభాతవార్త*



మండలంలోని సెంటీనరీకాలనీలోని రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో పోలీస్ ఉద్యోగాల సాధనకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగాల సాధనకు శిక్షణను ఉచితంగా అభ్యర్థులు పొందుతున్నారు. ఈ క్రమంలో ఈ వారికి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారంను రత్నాపూర్ పల్లె ప్రతిమ అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జీయం కమీటి సభ్యుడు పర్శ బక్కయ్య, బీఆర్ఎస్ పట్టణ కాపురబోయిన భాస్కం, వేగోలపు బానుగౌడ్, తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామార్శించిన ఎమ్మెల్యే

*మంథని - ప్రభాతవార్త*



మంథని పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌కు చెందిన సతియాబేగం ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు పరామా ర్శించారు. ఈ సందర్బంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారికి భరోసానిచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకుడు ఆజీంఖాన్, శమీమ్‌ఖాన్, ముస్కుల సురేందర్‌రెడ్డి, రావికంటి సతీష్, మంథని సరేశ్‌తో పలువురు పాల్గొన్నారు.

## హెడ్ చైన్‌మెన్, అసిస్టెంట్ చైన్‌మెన్ పదోన్నతులకు ప్రాక్టికల్ పరీక్షలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ఆవరణలో ఒక చెన్‌మెన్, రెండు అసిస్టెంట్ చైన్‌మెన్ పదోన్నతులకు శనివారం ప్రాక్టికల్ పరీక్షలను చేపట్టారు. కమిటీ మెంబర్స్, ఏరియా ఉన్నతాధికారులు ఎం.రాంమోహన్, సిహెచ్.లక్ష్మినారాయణ, ప్రభాకర్ సమక్షంలో ఈ పరీక్షలు కొనసాగాయి. ఈ పరీక్షల్లో హెడ్ చైన్‌మెన్‌కు నలుగురు, అసిస్టెంట్ చైన్‌మెన్‌కు ఏడుగురు హాజరయ్యారు. వీరికి లెవలింగ్, గ్యాలరీ ఓపెనింగ్, టోటల్ స్టేషన్‌లకు సంబంధించి సర్వే పరికరాలు ఉపయోగించి ప్రాక్టికల్, వ్రాత పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలను పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు కమిటీ మెంబర్స్ చెప్పారు. కార్యక్రమంలో అధికారులు నరేన్ చక్రవర్తి, సర్వేయర్ రవీందర్ తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

## యూనియన్ నాయకులతో సమావేశం

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం గుర్తింపు సంఘం నాయకులతో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 17న ఉత్తమ పర్యావరణ హిత గృహ నిర్వహణ, అబ్దుల్ కలాం స్టేడియంలో 21న సాయంత్రం 4గంటలకు దీపాలంకరణ పోటీలు, మహిళలకు ఆటల పోటీలు, అన్ని రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉత్తమ ఉద్యోగులకు ఏరియా జిఎం చేతుల మీదుగా సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జిఎం కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, శంకర్ నాయక్, బానాకర్, శ్రీనివాస్ రెడ్డి, రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు బి.కొమురయ్య, ఎం.తిరుపతి, రంగిశెట్టి వెంకన్న, డి.రాజేష్, కె.రవీందర్ తదితరులున్నారు.

## ఈ నెల 20న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

### - జడ్పి సిఇఓ శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 20న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పి సిఇఓ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 20న మధ్యాహ్నం 2గంటలు రామగుండం ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో నిర్వహించే జడ్పి సర్వసభ్య సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జడ్పి సిఇఓ ఆ ప్రకటనలో కోరారు.

## మెరిట్ జాబితా ప్రదర్శన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లా పరిధిలో బస్తీ దావఖానాలో ఖాళీగా ఉన్న ఎంబిబిఎస్, బిఎస్సీ నర్సింగ్, జెఎన్ఎం, సపోర్టింగ్ స్టాఫ్ పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను నేడు ఉదయం 11గంటలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నోటీసు బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాలో అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత డాక్యుమెంట్‌లు సమర్పించి ఈ నెల 25 వరకు పరిష్కరించుకోవాలని, ఆ తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలు ఉండవని తెలిపారు.

## సజ్జనార్‌ను కలిసిన వీరశైవ సంఘ నాయకులు

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో శనివారం జరిగిన ఒక వివాహ వేడుకకు వచ్చేసిన టిఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన వీరశైవ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సజ్జనార్‌ను జగిత్యాల వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి బసవేశ్వర చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం జగిత్యాల వీరశైవ సమాజం చేపడుతున్న సేవా కార్యక్రమాలను, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజ నాయకులు గాజుల రాజేందర్, అద్దునూరి నాగేంద్రం, ములస్తం శివకుమార్, కంది రాజేశం, పేనాల రాజయ్య, అంగడి మఠం నిరంజన్, సూరం వీరయ్య, తదితరులతో పాటు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మద్దతుధర చెల్లించాలి

### - బిజెపి రాష్ట్ర నాయకుడు సునిల్‌రెడ్డి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వారికి మద్దతుధర చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గంగాపురి, లక్ష్మీపూర్ గ్రామాల్లోని వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోకి వడ్లు చేరవేసి రోజులు గుడుస్తున్నను రైతుల ధాన్యానికి ఇంకా తూకాలు వేయటం లేదని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24గంటల్లో డబ్బులు అకౌంట్‌లో జమఅవుతాయని ముఖ్యమంత్రి చెప్పినను అది క్షేత్ర అమలు జరుగటం లేదన్నారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 15రోజులు దాటు తున్నను అకౌంట్‌లో డబ్బులు జమకావటం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కేవలం మిల్లర్ల లారీలు మాత్రమే నడుస్తు న్నాయని ప్రభుత్వ లారీలు నడవటం లేదన్నారు. రాష్ట్రంలో రైతు సమస్యలను గాలికి వది దేశ్‌కీనేత అని చెప్పు కోవటం సిగ్గు చేటన్నారు. రైతులకు రుణమాఫీ లేక గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బం దులు పడు తున్నారని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ, జల్లెడ సాకుతో రైతులను ఇబ్బందులకు గురిచేయటం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు వేల్పుల రాజు, సీనియర్ నాయకులు చిలువేరి సతీష్, ఎడ్ల సదాశివ్, చెరుకుతోట సురేశ్, అయింటి మల్లేశ్ పాల్గొన్నారు.

## దోపిడీ కేసులో ఇద్దరు అరెస్ట్

### - 35 గ్రాముల బంగారం స్వాధీనం

### - వివరాలు వెల్లడించిన ఎసిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జల్సాలకు అలవాడు పడి దోపిడీకి పాల్పడిన ఇద్దరిని పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఎసిపి సారంగపాణి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. మండలంలోని గుర్రంపల్లిలో ఈ నెల 15న రాత్రి 8గంటల సమయంలో గ్రామానికి చెందిన వంగల శేషమ్మ (70) ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్రంపల్లికి చెందిన మందల రంజిత్ రెడ్డి, గోదావరిఖని 5వ ఇంక్లయిన్‌కు చెందిన వీరబోయిన మధూకర్ శేషమ్మ తలపై దిండు ఉంచి ఎలక్ట్రికల్ వైర్‌ను మెడకు బిగించి మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారం గొలుసులు, ఇంట్లో ఉన్న 28వేల రూపాయల నగదును అపహరించుకుపోయారని అన్నారు. కేసు నమోదు చేసుకొని పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్ దర్యాప్తు ప్రారంభించి నిందితులు ఇద్దరిని పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 35 గ్రాముల బంగారం, 24,450 రూపాయల నగదు, ద్విచక్ర వాహనం, కారుతోపాటు మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. దోపిడీ కేసును చేధించిన పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐలు సహదేవ్ సింగ్, మౌనిక, సిబ్బంది దుబాసి రమేష్‌లను ఎసిపి అభినందించారు.

## అగ్ని ప్రమాదం జరిగిన ఆయిల్‌మిల్‌ను సందర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆయిల్ మిల్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి శనివారం సందర్శించారు. శుక్రవారం అర్ధరాత్రి ఆయిల్‌మిల్‌లో అగ్ని ప్రమాదం సంభవించగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శనివారం ఆయిల్ సందర్శించి, అగ్ని ప్రమాదంపై ఆరా తీశారు. అగ్ని ప్రమాదం రాత్రివేళ ఆయిల్ మిల్‌నుండి పొగలు రావడంతో రోడ్డున వెళ్తున్న వ్యక్తులు సమాచారం ఇచ్చారని, దీంతో సూమారు మూడు గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలు ఆర్పి వేశారని వివరించారు. అయినప్పటికి ఆయిల్ మిల్‌లోని యంత్ర పరికరాలు కాలి బూడిద అయ్యాయని ఆయిల్ మిల్ యజమాని కొత్త మోహన్ వివరించారు.

## ముస్లింలకు షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



మంథని డివిజన్‌లోని మంథని, కమాన్‌పూర్ మండలాలకు చెందిన షాదిముబార్, కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు లబ్దిదారులకు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా మంథని మండలానికి నాలుగు, కమాన్‌పూర్ మండలానికి 7 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు అలీం తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి బిలావల్ భుట్టో దిష్టిబొమ్మ దహనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



స్థానిక భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో తహశీల్ చౌరస్తా వద్ద పాకిస్తాన్ విదేశాంగ శాఖ మంత్రి బిలావల్ భుట్టో దిష్టిబొమ్మ దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ పాకిస్తాన్ మంత్రి భుట్టో ప్రధాన మంత్రి నరేంద్రమోడీని విమర్శిస్తే భారత్ ప్రజలు ఊరుకోరని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీని ఉగ్రవాధి, అల్‌ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌తో పరోక్షంగా పోల్చారు. ఒసామా బిన్‌లాడెన్ చనిపోయినప్పటికి గుజరాత్‌లో ఆ కసాయి ఇంకా బతికే ఉన్నాడని, అతను భారత ప్రధానిగా పనిచేస్తోన్నారని బిలావల్ భుట్టో వ్యాఖ్యానించడం పై మండిపడ్డారు. భుట్టో వ్యాఖ్య అత్యంత అవమానకరమని, పరువు నష్టం కలిగించేలా ఉందని నాయకులు మండిపడ్డారు. పాకిస్తానీ సైన్యంలో చెలరేగుతున్న, అతని ప్రభుత్వం యొక్క నిరాశ, మానసిక దివాళా కోరుతనాన్ని ప్రతిబింబించే పాకిస్తాన్ విదేశాంగ మంత్రి నుండి ఇంతకంటే ఏమి ఆశించాలి అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల దేవరాజం, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ ఎండి శమియుద్దిన్, సిరిపురం గంగారాం, మాజీ సర్పంచ్ ఐలేని విద్యాసాగర్‌రావు, కొత్తకొండ బాలయ్య, గాధసు భూమయ్య, బోగ దేవయ్య, తూనికి అంజన్న, వనమాల సత్యనారాయణ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆవాస విద్యార్థులకు ఆర్థిక సాయం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామానికి చెందిన ఎడమల రామిరెడ్డి-మంజూల కుమారుడు దిలీప్ రెడ్డి జన్మదినం సందర్బంగా వాల్మీకి ఆవాసానికి ఆర్థిక సాయాన్ని అందించారు. సేవా భారతి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం విద్యార్థుల ఒకరోజు నిర్వహణ ఖర్చు కింద ఆర్థిక సాయంగా రూ.3 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి-ఇందిర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# కొట్టెపల్లి సుధాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

కొడిమ్యాల ప్రభాత వార్త:



సెస్ ఎన్నికల నేపథ్యంలో సాయంత్రం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొడిమ్యాల మండలం నల్లగొండ, తిప్పాయపల్లె గ్రామాలలో పర్యటించి టిఆర్ఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమెల్యే పలు సూచనలు చేశారు. పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.

# కెపాసిటర్ల బిగింపుతో రైతులకు విద్యుత్ ఆదా

మల్లాపూర్ - ప్రభాతవార్త :



విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లు బిగింపుతో రైతులకు విద్యుత్ ఆదా ఆవుతుందని విదు ్యత్ ఆధికారులు డిఇ తిరుపతి, ఎడిఇ మనోహర్, ఎఇ వినిత్‌రెడ్డి, సబ్ ఇంజనీర్ రమేష్ లు తెలిపారు. శనివారం మల్లాపూర్ సెక్షన్ పరిధిలోని మొగిలిపేట్ గ్రామంలో విద్యుత్ ఆధికారులు కెపాసిటర్‌ల బిగింపుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పంపు సెట్లకు కెపాసిటర్‌లు బిగించుకుని విద్యుత్‌నూ ఆదా చేసుకోవాలని విద్యుత్ పొదుపును పాటించాలన్నారు. జిల్లాలోని 18 మండలాల్లో 235 గ్రామాల్లో ఆదర ్శంగా నిలిచిన రెండవ గ్రామంగా మొగిలిపేట్ కావాలని కోరారు. గ్రామంలో మొత్తం 709 పంపుసెట్లకు గాను 280 కెపాసిటర్లు ఈరోజు బిగించినట్లు తెలిపారు. కాగా కెపాసిటర్ల బిగింపుపై కలిగే లాభాల గురించి అవగాహన కల్పించిన తర్వాత ట్రాన్స్‌ఫార్మర్ల కమిటి పెద్ద మనుషులు ముందుకు వచ్చి మరో 232కెపాసిటర్లు తమ ట్రాన్స్‌ఫార్మర్లకు బిగించాలని సిబ్బందిని కోరడం గమనార్హం. తక్షణమే స్పందించిన రైతులు సర్పంచ్‌చొరవతో మొత్తం 512 కెపాసిటర్లు బిగించారు. కాగా రైతులకు అవగాహన కల్పించి స్ఫూర్తి నింపిన విద్యుత్ సిబ్బంది సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ దేవేంధర్, లైన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, లైన్‌మెన్ నరహరి, జూనియర్ లైన్‌మెన్ విష్ణులను డిఇ మెట్‌పల్లి తిరుపతి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ సామ రవీంధర్, ఎంపిటిసి సత్తెమ్మ రాజరెడ్డి, విడిసి చైర్మెన్ లింగన్న, దూలూరి సుధాకర్‌కరెడ్డి,లు పాల్గొన్నారు.

# ఆలయాలను పరిశీలించిన టిటిడి ఆధికారులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని గోధూర్, తిమ్మాపూర్, కొండాపూర్, యామాపూర్, వేములకుర్తి గ్రామాల్లోని దేవాలయాలను టిటిడి ఆధికారులు శనివారం పరిశీలించారు. గ్రామాల్లో టిటిడి నిధులు మంజూరు కాగా వాటిని టిటిడి ఇన్స్‌పెక్షన్ అధికారి డా.రామనాథం పరిశీలించారు. ఆయన వెంట ఎంపిపి జాజాల భీమేశ్వరి, సర్పంచ్‌లు సోమ ప్రభాకర్, సున్నం నవ్యశ్రీ, సంఘం సాగర్, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, నాయకులు మాజీ ఎంపిపి నేరేళ్ళ దేవేంధర్, సున్నం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రక్షణ, శిక్షణ తరగతులను విజయవంతం చేద్దాం

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రక్షణ, శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ బొంకూరి సురేందర్ సన్ని, జిల్లా అధ్యక్షులు సముద్రాల అజయ్, రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి, జిల్లా కార్యదర్శి కొలపురం రమేష్ లు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు దేశములోని ప్రజలందరూ సమాన హక్కులు, అధికారాలతో జీవించాలనే లక్ష్యంతో మనకందించిన బారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి దాని స్థానములో మన స్మృతిని తీసుకొని రావాలని చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి ప్రజలందరినీ సిద్ధం చేయుటలో భాగంగానే ఈ నెల 22, 23 తేదీలలో చొప్పదండి మండలములోని గుమ్లాపూర్ గ్రామములో రెండు రొజుల భారత రాజ్యాంగ రక్షణ, శిక్షణ తరగతులను తెలంగాణ ప్రజా సంఘాల, జేఏసి రాష్ట్ర చైర్మన్ గజ్జల కాంతం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కావున కొడిమ్యాల మండలములోని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రాజ్యాంగ రక్షణకు సిద్ధం కావలసిందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ళ మహేష్, పర్లపెల్లి ప్రభుదాస్, గుడిసె లక్ష్మిరాజం, చెర్ల చంద్రశేఖర్, గుండు రమేష్, సుంకె నరేష్,కోలపురం శంకర్, గుంటి తిరుపతి, చిటుపాక రాజు, లింగాల అజయ్, కొత్తూరు కిరణ్, కొత్తూరు ఆశయ్య, రామంచ శంకర్, ఎండి. రఫీక్, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కల్వకుంట్ల

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన అల్లె ప్రవీణ, గుండంపల్లి గ్రామానికి చెందిన జక్కుల సురేష్‌ల వివాహానికి టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, అధికార ప్రతినిధి కాటిపెల్లి ఆదిరెడ్డి, నాయకులు బైరి రవికుమార్, రైతుబంధు గ్రామాధ్యక్షుడు దెశెట్టి నాగేష్, గ్రామశాఖ నాయకుడు రాజ్‌కుమార్, మహేంధర్, రమేష్, గంగాధర్, శేఖర్, లక్ష్మిబాలు, రాజ్‌కుమార్, రాకేష్, ఎల్లయ్య, మల్లేస్‌లు పాల్గొన్నారు.

# ప్రమాదశాత్తు బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద శుక్రవారం రాత్రి సమయంలో బైక్ అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శనివారం తెలిపారు. ఆయన కథనం మేరకు బీహర్ నుంచి జీవనోపాధి నిమిత్తం మల్లాపూర్‌కు వలస వచ్చి స్థిరపడిన హమాలీ మనోహర్ సర్ధార్(25) మండలంలోని రాఘవపేట్‌లో పనిముగించుకుని తన స్నేహితుడు చందన్ సర్దార్‌తో కలిసి బైక్‌పై శుక్రవారం రాత్రి సమయంలో మల్లాపూర్‌కు వస్తున్న సమయంలో మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మూల మలుపు దగ్గర ప్రమాదవశాత్తు అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్ల పోదల్లో పడిపోయారు.కాగా బైక్ నడుపుతునన మనోహర్ సర్ధార్ అక్కడికక్కడే మృతి చెందగా వెనుక కూర్చున్న చందన్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. మృతుని బావ శ్రావణ్ సర్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# 18సం.లు నిండిన ప్రతి ముదిరాజ్‌కు మత్స్య కార్మిక సభ్యత్వం కల్పించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

18సం.లు నిండిన ప్రతి ముదిరాజ్ కులాస్థుడికి మత్స్య కార్మిక సభ్యత్వం కల్పించాలని, ముదిరాజ్ కులాస్థులను బిసి-డి నుండి బిసి-ఎలోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర మత ్స్యకారుల సంఘం జిల్లా సోషల్ మీడియా జనరల్ సెక్రటరి ఉరుమడ్ల గంగరాజం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎందరో చదువుకున్న ముదిరాజ్ యువత ఉద్యోగాలు రాక ఏమిచేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టు ఆడుతున్నారాని, గల్ఫ్ బాట పట్టి నరకయాతన పడుతున్నారాని తెలిపారు. స్కిల్ టేస్ట్ లేకుండా మత్స్యకార్మిక సభ్యత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువత కార్యదర్శి రేగులా గంగారాజం, సోషల్ మీడియా జిల్లా యువత కార్యదర్శి విఘ్నేష్, ప్రచార కార్యదర్శి భూమేష్, కులాస్థులు పాల్గొన్నారు.

# జామ మసీద్ గేట్ నిర్మాణానికి స్థల పరిశీలన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని ముస్లింపురలో జామ మసీద్ మెయిన్ గేట్ నిర్మాణం కొరకు మున్సిపల్ ఎఇ అరుణ్‌కుమార్ శనివారం స్థల పరిశీలన చేశారు. కాగా ఇట్టి నిర్మాణం ఎమ్మెల్యే స్వంత నిధులు రూ.2లక్షలతో నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మైనార్టీ టౌన్ అధ్యక్షుడు మహ్మద్ జావిద్, జామ మసీద్ అధ్యక్షుడు అబ్దుల్ బారి, ఎఎమ్‌సి మాజీ డైరెక్టర్ షేక్ మహ్మద్, కమిటి సభ్యులు హైమద్, అజీజ్, నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మినృసింహ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని రేగుంట గ్రామంలో కంటే సురేష్(సుదర్శన్)-మంగ దంపతులు తమ నివాస ఆవరణలో నిర్మించిన శ్రీలక్ష్మినృసింహ స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం ప్రారంభించారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 18సం.లు నిండిన ప్రతి ముదిరాజ్‌కు మత్స్య కార్మిక సభ్యత్వం కల్పించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

18సం.లు నిండిన ప్రతి ముదిరాజ్ కులాస్థుడికి మత్స్య కార్మిక సభ్యత్వం కల్పించాలని, ముదిరాజ్ కులాస్థులను బిసి-డి నుండి బిసి-ఎలోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర మత ్స్యకారుల సంఘం జిల్లా సోషల్ మీడియా జనరల్ సెక్రటరి ఉరుమడ్ల గంగరాజం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎందరో చదువుకున్న ముదిరాజ్ యువత ఉద్యోగాలు రాక ఏమిచేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టు ఆడుతున్నారాని, గల్ఫ్ బాట పట్టి నరకయాతన పడుతున్నారాని తెలిపారు. తక్షణమే 18సం.లు నిండిన ప్రతి ముదిరాజ్ కులాస్థుడికి ఎలాంటి స్కిల్ టేస్ట్ లేకుండా మత్స్యకార్మిక సభ్యత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువత కార్యదర్శి రేగులా గంగారాజం, సోషల్ మీడియా జిల్లా యువత కార్యదర్శి విఘ్నేష్, ప్రచార కార్యదర్శి భూమేష్, కులాస్థులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

ప్రభాతవార్త,గంగాధర....

నిరుపేదలకు అండగా ముఖ్యమం త్రి సహాయనిధి తోడ్పడుతుందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆరు మండలాల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేశారు. ఆరు మండలాలోని 30మంది లబ్దిదారులకు 12లక్షల ఎనబై నాలువేల 4వందల రూపాయలు పంపిణి చేశారు.ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అన్నారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మంథని ఆర్టీసి డిపోను బలోపేతం చేసి అన్ని గ్రామాలకు బస్సులు నడిపించాలి

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందించిన సిఐటియు నాయకులు**

మంథని - ప్రభాతవార్త



మంథని ఆర్టీసీ డిపోను మరింత బలోపేతం చేసి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ శనివారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బస్సు డిపో బలోపేతం గురించి అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకరావాలన్నారు. మంథని ఆర్టీసీ డిపోలో గతంలో ఉన్న బస్సులను, సిబ్బందిని యాజమాన్యం తగ్గించిందన్నారు. 2015లో డిపో పరిధిలోని 52 గ్రామాలకు బస్సులు నడిచేవని ప్రస్తుతం 32 గ్రామాలకు మాత్రమే బస్సులు నడుస్తున్నాయని ఆయన అన్నారు. గతంలో మంథని డిపోలో 41 ఆర్డీనరి బస్సులు ఉంటే ప్రస్తుతం 27బస్సులు మాత్రమే నడుస్తు న్నాయని అదేవిదంగా గతంలో డిపోలో సంవత్సరానికి దాదాపు 14వేల కిలోమీటర్లు బస్సులు తిరిగితే ప్రస్తుతం 7,738 కిలోమీటర్లు తిరిగాయన్నారు. దీనితో నియోజక వర్గం కేంద్రానికి ప్రజలు, వృద్దులు, విద్యార్థుల రావటానికి ప్రైవేట్ వాహానాలను ఆశ్రయిచాల్సి వస్తుంద న్నారు. ఇదే పరిస్థితి కొన సాగితే మంథని డిపో మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. దీనిపైన ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు స్పందించి డిపోను బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు బాపు, రవి, అడ్డురి సంపత్ తదితరులు ఉన్నారు.




## ఆలయ ఫౌండేషన్ జాబ్ మేలను విజయవంతం చేయండి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించబోయే జాబ్ మేలను విజయవంతం చేయాలని ఆలయ ఫౌండేషన్ సభ్యులు రమేష్‌బాబు కోరారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసంత్‌నగర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి ఆలయ ఫౌండేషన్ చైర్మన్ పరికిపండ్ల నరహరి ఆదేశాల మేరకు కాల్వశ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో నేడు (ఆదివారం) మహిళలకు స్వయం సమృద్ధిపై అవగాహన,నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు మహిళలు యువతీ యువకులు కార్యక్రమానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్,చిలువేరు సంపత్,ఔషదపు సంపత్,ఎంపీటీసీ మొగిలి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ క్రమశిక్షణ ఉల్లగించిన సభ్యుల సస్పెండ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సెస్ ఎన్నికల్లో భారతీయరాష్ట్ర సమితి 15 మంది అభ్యర్ధులను పోటిలో ఉన్నట్లు జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య తెలిపారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తోట అగయ్య మాట్లాడుతూ సెస్ ఎన్నికల్లో గతంలో 12 స్థానాల నుండి పోటి చేయడం జరుగుతుందని తెలిపారు.సిరిసిల్ల బిసి అభ్యర్ధులను పార్టీ స్థానం కల్పించడం జరుగుతుందన్నారు.మహిళ రిజర్వేషన్లు,ఎస్సి రిజర్వేషన్ల ప్రాధ్యానత కల్పించడం జరిగిందన్నారు.పార్టీ క్రమశిక్షణ ఉల్లగించిన వారిని పార్టీ సస్పెండ్ చేస్తునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రావు, గజబీకంర్ రాజన్న,మల్లరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈటెల రవీందర్ సింగ్

ఓదెల,ప్రభాతవార్త :



పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గుండేటి ఐలయ్యయాదవ్ అన్న కూతురు వివాహం శనివారం సుల్తానాబాద్ లోని ఎస్వీఆర్ కళ్యాణ మండపంలో జరగగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్,సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణారావు,టిఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ రాకేష్‌లతో పాటు జెడ్పిటిసిలు,ఎంపీటీసీలు,సర్పంచులు,టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఉదారతను చాటుకున్న ఎమ్మెల్యే సుంకె

ప్రభాతవార్త,గంగాధర...



పాఠశాలనుండి ఆటోలో వెళ్తున్న విద్యార్థులను గుర్తించి ఆటో ఆపి తన స్వంత కారులో తీసుకొని వెళ్ళి ఇంటి వద్ద దింపిన చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఉదారతను చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శుక్రవారం యధావిధిగా పాఠశాల సమయం ముంగించుకొని ఆటోలో వెళ్తుండగా ఆటోను ఆపి ఇంత మంది ఆటోలో వెళ్తే ప్రమదాలు జరుగుతాయని ఆటో డ్రైవర్‌ను మందలించి విద్యార్థులను తన కారులో తీసుకువెళ్ళి వారివారి ఇంటి వద్ద దింపడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. శాసనసభ్యుల స్థాయిలో విద్యార్థులను ఇంటివద్ద చేరవేయడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**- మంథని మున్నూరు కాపు సంఘం డివిజన్ అధ్యక్షుడు కిరణ్ పటేల్**

ముత్తారం, ప్రభాతవార్త.




మున్నూరు కాపులను చైతన్య పరచడానికి రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా ఈ నెల 21న మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య మంథనికి వస్తున్నారని, ఈ చైతన్య యాత్రను మంథని నియోజక వర్గంలోని మున్నూరు కాపు సంఘం నాయకులు, కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంథని నియోజక వర్గం మున్నూ రు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల కిరణ్ పటేల్ పిలుపునిచ్చారు. శనివారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, ముత్తారం మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుచల్ల సమ్మయ్యతో కలిసి మాట్లాడారు. సూరయ్యపల్లె నుంచి మంథని పట్టణం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, మంథని పట్టణంలోని పోచమ్మ వాడలో గల మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కందు రమేష్ పటేల్, అల్లం రవి పటేల్, జక్కుల రమేష్ పటేల్, గాదం శ్రీనివాస్ పటేల్, ఏలువాక కుమార్ పటేల్, బర్ల సంపత్ పటేల్ తదితరులున్నారు.

## సుందరగిరిలో అయ్యప్ప దేవాలయం వద్ద వైభవంగా అయ్యప్ప దీక్షలు

**పాదయాత్రతో కొండగట్టుకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు**

ప్రభాతవార్త,గంగాధర



గంగాధర మండలం మధురానగర్‌లోని సుందరగిరిలో ఎంతో వైభవోపేతంగా ఎంపిపి శ్రీరాం మధూకర్ దంపతులు నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప భక్తుల దీక్షలు వైభవంగా కొనసాగుతున్నాయి. అయ్యప్ప శరణదీక్షలో నిత్యం నిమగ్నమై భజనలు చేస్తున్నారు. సిరిసిల్ల ప్రసాద్ గురుస్వామి ఆద్వర్యంలో శనివారం కొండగుట్టుకు బయలుదేరి వెళ్ళారు. ఎంపిపి శ్రీరాం మధూకర్ జండా ఊపి భక్తుల పాదయాత్రను ప్రారంభించారు.దేవాలయం విశిష్టతను నలుదిశల ప్రచారం చేయాలని సూచించారు. భక్తులు అయ్యప్పనామ స్మరణతో,నృత్యాలు చేస్తూ కొండగట్టుకు పెద్ద సంఖ్యలో పయనం అయ్యారు. ఈకార్యక్రమంలో కన్నెస్వామి సన్నిదానం అయ్యప్ప బృందం పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను కమాన్‌పూర్ పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని గుండారం గ్రామంలో ప్యాసింజర్ ఆటో ఎపి 36 డబ్ల్యూ 3059 అనుమానస్పదంగా తిరుగుతుండగా వాహనాన్ని హెడ్ కానిస్టేబుల్ ఎండి.రహీం ఆపి తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం లభ్యమైనట్లు తెలిపారు. వెంటనే ఆటోలో ఉన్న సుల్తానాబాద్‌కు చెందిన పర్వతం కుమార్‌తోపాటు 6 క్వింటాళ్ల బియ్యంను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

## సజీవ దహన సంఘటనపై దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి

**- క్యాతం వెంకట రమణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.

మంచిర్యాల జిల్లా మందమర్రి మండల వెంకటాపూర్ గ్రామంలో జరిగిన సజీవ దహన దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఘటనకు సంబంధించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు క్యాతం వెంకట రమణ డిమాండ్ చేశారు. శనివారం సంఘటన స్థలాన్ని క్యాతం వెంకట రమణ బృందం సందర్శించారు. ఆరుగురు సజీవ దహనంతో మృతి చెందిన సంఘటనపై అక్కడి పోలీసులచే ఆరా తీశారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన వారిలో దబ్బెట కమలాకర్, గోషిక రమేష్, మేకల నారాయణ తదితరులున్నారు.

# జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు







**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎమెమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్ల అసోసియేషన్, స్థానిక వాసవీ కళ్యాణ మండలంలో టీపీఈటీపీఏల ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పెన్షనర్స్‌కు భవనం మంజూరీ చేసి వారి ప్రయోజనాలు కాపాడుతానన్నారు. ఎస్‌టీఓ, తహశీల్దార్ కార్యాలయాలను మున్సిపల్ సమీపంలోని మార్చుతామన్నారు. అనంతరం 10మంది ఆదర్శ పెన్షనర్లను ఎమెమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఎస్‌టీఓ లావణ్యలు ఘనంగా సన్మానించి, స్థానిక కల్లూర్‌రోడ్‌లో రిటైర్డ్ పెన్షనర్ల కోసం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్‌కుమార్, ఎస్‌టీఓ లావణ్య, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనిల్, ఆయా అసోసియేషన్‌ల నాయకులు పబ్బా శివనాందం, కాంతారావు, మేడి కిషన్, ఆంజనేయులు, రవిశంకర్, రాజేశ్వర్‌రావు, సత్యనారాయణరావు, అశోక్, నాగరాజు, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్(టిఆర్ఎస్) హాయంలోనే గ్రామాలాభివృద్ధి

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** బిఆర్ఎస్(టిఆర్ఎస్) హాయంలోనే గ్రామాలాభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో 25 నూతన గ్రామపంచాయితీ భవనాల నిర్మాణానికి రూ.5కోట్ల నిధులు శనివారం మంజూరు అయినట్లు తెలిపారు. కాగా మెట్‌పల్లి మండలంలో 10 గ్రామ పంచాయితీలకు, మల్లాపూర్ మండలంలో 8 గ్రామ పంచాయితీలకు, ఇబ్రహీంపట్నం మండలంలో 4 గ్రామ పంచాయితీలకు, కోరుట్ల మండలంలో 3 గ్రామ పంచాయితీల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన సిఎం కెసిఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌లకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం

- పెద్ద సంఖ్యలో,పెరుగుతున్న వలసదారులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వలస కార్మికులు,వారి కుటుంబాల సభ్యుల హక్కుల పరిరక్షణ కొరకు 2000 డిసెంబర్ 04నాడున యుఎన్ జనరల్ అసెంబ్లీ (యుఎన్‌జిఏ),ప్రపంచంలోని పెద్ద సంఖ్యలో,పెరుగుతున్న వలసదారులను పరిగణనలోకి తీసుకొని,డిసెంబర్ 18ని అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా ప్రకటించింది.2021లో యునైటెడ్ నేషన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ అఫైర్స్ నివేదిక ప్రకారం అంతర్జాతీయ వలసదారుల సంఖ్య భారత్‌ది ఎక్కువ.గంగుల మురళీధర్‌రెడ్డి (తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ జెఏసి వైస్ ప్రెసిడెంట్) గుగ్గిళ్ల రవిగౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ జెఏసి గల్ఫ్ బోర్డు సాధన కొరకు నిరంతర పోరాటం చేస్తుంది.18 ఈసిఆర్ దేశాలలో భారత వలస కార్మికులకు గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వాల అండ అత్యవసరం.కేంద్రంలో ఏమిగ్రేషన్ బిల్లుతో రాష్ట్రములో గల్ఫ్ బోర్డుతో ఇది సాధ్యము.రెమిటెన్స్ వంద మిలియన్ అమెరికా డాలర్లను(రూ.8,268,264,000) భారత్‌కు పంపుతున్న భారత వలసదారులు,ప్రభుత్వాల నుండి సరైన సంక్షేమానికి నోచుకోవడం లేదు.

**అంతర్జాతీయ జాబ్ మార్కెట్లో భారతీయులకు జరిగే మోసాలు:**

1. మానవ అక్రమ రవాణా ముఠాలకు భారత్ వలస కార్మికులు సాఫ్ట్ కార్నర్‌గా మారారు.
2. అనాధికార అక్రమ రవాణా ద్వారా మోసాలకు గురవుతున్నారు.
3. భారతీయ వలసదారులు ఎక్కువగా వీసా మోసాలకు,ఏజెంట్లకు అధిక రుసుము బ్రోకరేజితో దుర్మార్గపు అప్పుల బానిసత్వం,బలవంతపు శ్రమ లాంటి ఊబిలో నెట్టేయబడి,విదేశాల్లో యజమానులు వీరు తిరిగి స్వదేశానికి రావాలనుకున్నప్పుడు పాస్పోర్ట్‌లు ఇవ్వక అనేక రకాల తప్పుడు కేసులు బనాయించి కష్టాల్లో నెట్టబడ్డారు.
4. వీరికి ఉద్యోగ,సామాజిక,వైద్య,భీమా భద్రత లేక జీతం బకాయిల,అధిక పని సమయం లాంటి వేధింపులకు గురి చేస్తున్నారు.

**ఎమిగ్రేషన్ బిల్లు:** దేశీయ చట్టం ఎమిగ్రేషన్ ఆక్ట్ 1983 అక్రమ వలసదారుల ప్రవాహాన్ని పర్యవేక్షించడానికి,మోసాన్ని నివారించడానికి రిక్రూటింగ్ ఏజెంట్ల రిజిస్ట్రేషన్,ధృవీకరణను తప్పనిసరి చేసి వారి ద్వారా మాత్రమే రిక్రూట్‌మెంట్ చేయాలని,రిక్రూటర్ వసూళ్లపై సీలింగ్,ప్రయాణ పత్రాల సమీక్ష చేస్తుంది.

**ఎమిగ్రేషన్ బిల్లు 2021:**

1. ముప్పది తొమ్మిది ఏండ్ల క్రితం 1983 చట్టం ఇప్పుడు పెద్ద ఎత్తున వలసలు,దాని విస్తృత భౌగోళిక- ఆర్థిక, భౌగోళిక- రాజకీయ, భౌగోళిక- వ్యూహాత్మక ప్రభావాన్ని పరిష్కరించడంలో విధాన విశ్లేషకులచే విమర్శించబడింది.
2. జూన్ 2021లో,విదేశి వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2021 ముసాయిదా ఎమిగ్రేషన్ బిల్లుపై ప్రజల అభిప్రాయాలను ఆహ్వానించింది.
3. ఎమిగ్రేషన్ బిల్లు 2021 విదేశాలలో ఉపాధిని కోరుకునే భారతీయుల నియామక ప్రక్రియను,లొసుగులను సంస్కరిస్తుంది.
4. భారతీయ వలసదారుల రికార్డులను డిజిటలైజ్,కార్మికుల హక్కుల అవగాహన భీమా,స్కిల్ అప్‌గ్రేడేషన్ శిక్షణ అందిస్తుంది.విదేశాలకు వెళ్లే ముందు పిడిఓటి,వెళ్లినాక పాట్ శిక్షణ ఇస్తుంది.

## కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలి

- ఘనంగా పెన్షనర్ల దినోత్సవం - పలువురు పెన్షనర్లకు సన్మానాలు
- పాల్గొన్న టీ ఉద్యోగుల జేఏసి చైర్మన్ భోగ శశిధర్, కో చైర్మన్ ఎండి.వకీల్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సమావేశ మందిరంలో 14వ జాతీయ పెన్షనర్ల దినోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా టీ ఉద్యోగుల జేఏసి చైర్మన్ భోగ శశిధర్,కో చైర్మన్ ఎండి.వకీల్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి,పెన్షనర్ల పితామహుడు నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.56 మంది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,అధికార విశిష్ట పెన్షనర్లను విశిష్ట పెన్షనర్ అవార్డులతో ఘనంగా సన్మానించారు.లైఫ్ సర్టిఫికేట్ టీయాప్ ఫోలీయోలో అండ్రాయిడ్ ఫోన్‌లో నమోదు గురించి హరి అశోక్‌కుమార్ అవగాహన కల్పించారు.అనంతరం భోగ శశిధర్,ఎండి వకీల్,జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పదవి విరమణ వయస్సును 61 ఏళ్లకు పెంచిందని,30 శాతం పిఆర్సీ ఇచ్చిందని,70 ఏళ్లకే ఖ్యాంటం పెన్షన్ మంజురు,తదితర ప్రయోజనాలు కల్పించడం హర్షణీయమన్నారు.పెన్షనర్ల కోసం వెబ్‌సైట్ సెంటర్ ఏర్పాటు,కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవల కల్పనకు,ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీకి సమీకృత కలెక్టరేట్ ప్రారంభించడానికి వచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వినతిపత్రం సమర్పించామన్నారు. ఆదాయపన్ను మినహాయించాలని ఉద్యమిస్తున్న కేంద్రం పట్టించుకోక పోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాధ్యక్షుడు పిసి.హన్మంత్‌రెడ్డి, రఘుపతి,ఉపాధ్యాక్షులు వి.ప్రకాష్‌రావు, ఎండి.యాకూబ్, పి.అశోక్‌రావు, మహిళా కార్యదర్శి బి.కరుణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ, బి.రాజేశ్వర్, దేవేందర్‌రావు, నారాయణ, పురుషోత్తమరావు, హన్మండ్లు గంగాధర్, జిల్లా, డివిజన్, మండలాల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాంపల్లిగుట్టపై వ్యాపారాల నిర్వహణకు వేలం

- టెండర్ల ద్వారా రాజన్న ఆలయానికి కోటి 91 లక్షల ఆదాయం



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి అనుబంధ ఆలయం నాంపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి గుట్టపై వివిధ వ్యాపారాల నిర్వహణకు శనివారం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్ ఆవరణలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో గుట్టపై కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముటకు గాను వేములవాడకు చెందిన వి.భిక్షపతి 37 లక్షల 25 వేల రూపాయలకు టెండర్ దక్కించుకున్నారు. అలాగే ప్రమిదలు, వత్తులు, నూనె విక్రయించుటకు గాను రూ.16 లక్షల 66 వేల 666 లకు దాచారం గ్రామానికి చెందిన మహేందర్, పాలు ఆయిల్ పాట్స్ అమ్ముటకు గాను రూ. ఒక కోటి 116లకు వేములవాడకు చెందిన ఎస్.సిద్దార్థ, క్యాంటీన్ నిర్వహణ కొరకు రూ.8లక్షల 11 వేలకు కొదురుపాకకు చెందిన పి.శ్రీకాంత్, కొబ్బరి ముక్కల సేకరణకు 9 లక్షల 55 వేల 800 రూపాయలకు వేములవాడకు చెందిన మనీష్ ఎంటర్‌ప్రైజెస్, ఇన్‌స్టాంట్ ఫోటోల లీజు హక్కులను 15 లక్షల 516లకు వేములవాడకు చెందిన ఎస్.సిద్దార్థ, అలాగే దాల్, జాగరీ, టాయ్స్ అమ్ముటకు గాను 6 లక్షల 75 వేలకు వేములవాడకు చెందిన మనీష్ ఎంటర్‌ప్రైజెస్ వారు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ టెండర్ల ద్వారా రాజన్న ఆలయానికి కోటి 91 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## అదనపు కలెక్టర్‌కు వినతి అందించిన శాత్రాజుపల్లి గ్రామస్థులు

**ముత్తారం, ప్రభాతవార్త:** మండలంలోని శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన ప్రజలు పెద్దపల్లి అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణకు శనివారం కలెక్టరేట్‌లో వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, మౌళిక వసతులు రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ ఈ వినతిలో పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో శాత్రాజుపల్లి గ్రామ ప్రజలున్నారు.



# సెంట్రల్ లైటింగ్ వ్యవస్థకు ఏర్పాటుకు సహకరించాలి

**- మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** వాణిజ్య ప్రాంతాలైన లక్ష్మినగర్, కల్యాణ్ నగర్‌లో గజిబిజిగా ఉన్న విద్యుత్ తీగలను సవరించి సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు నగర పాలక సంస్థకు సహకరించాలని ఎన్‌పిడిసిఎల్ అధికారులను రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కోరారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కమీషనర్ బి.సుమన్ రావుతో కలిసి ఎన్‌పిడిసిఎల్ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార కేంద్రాలుగా వెలుగొందుతున్న లక్ష్మినగర్, కల్యాణ్‌నగర్‌లో ప్రమాదకరంగా వేలాడుతున్న తీగలు తొలగించి అందంగా సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి ఎన్‌పిడిసిఎల్ అధికారులు సహకారం కావాలని అన్నారు. ఈ ప్రాంతంలో బిటి రోడ్లు వేయడానికి పనులు ప్రతిపాదించినందుకు సాధ్యమైనంత త్వరగా ఈ తీగలు సవరించడానికి అంఛనాలు తయారు చేసి సమర్పించాలని కోరారు. నూతన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థతో వ్యాపారులకు, వినియోగదారులకు ప్రయోజనం కలగడంతోపాటు ఈ ప్రాంతమంతా సుందరంగా మారుతుందని అన్నారు. అనంతరం ఎన్‌పిడిసిఎల్ అధికారులు లక్ష్మినగర్, కల్యాణ్‌నగర్ ప్రాంతాలను సందర్శించి విద్యుత్ తీగలను పరిశీలించారు. నగర పాలక సంస్థకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్‌పిడిసిఎల్ ఎఇడి శ్రీనివాస్, ఎఇలు కిషన్, దేవస్వామితోపాటు నగర పాలక సంస్థ ఎఇ రాంజీ, నాయకులు పొన్నం లక్ష్మణ్ గౌడ్ ఉన్నారు.

# గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గెలుపు ఖాయం

**- యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్**

**- ఐఎన్‌టియుసిలో చేరిన ఎట్టం క్రిష్ణ**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రానున్న సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఈ సారి ఐఎన్‌టియుసి ఘన విజయం సాధించడం ఖాయమని యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. టిబిజికెఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొనసాగుతున్న ఎట్టం క్రిష్ణ శనివారం ఐఎన్‌టియుసిలో చేరారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలో ఎట్టం క్రిష్ణకు జనక్ ప్రసాద్ యూనియన్ కండువా కప్పి ఆహ్వానించారు. త్వరలో ఎట్టం క్రిష్ణకు యూనియన్‌లో కీలక బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని ఆయన చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఎట్టం క్రిష్ణ కీలక పాత్ర పోషించడమే కాకుండా గత పది సంవత్సరాలుగా టిబిజికెఎస్‌లో కీలక బాధ్యతలు నిర్వహించారని చెప్పారు. కార్మికుల కోసం పోరాడే నాయకులకు ఐఎన్‌టియుసిలో మంచి గుర్తింపు వుంటుందని జనక్ ప్రసాద్ ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఎట్టం క్రిష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన మాతృ సంస్థ అని, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్‌లో పని చేసిన అనుభవాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో కార్మికుల పక్షాన పోరాడే ఐఎన్‌టియుసి యూనియన్‌తో నిత్యం కార్మికులు అందుబాటులో ఉంటూ పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నర్సింహారెడ్డి, ధర్మపురి, గుమ్మడి కుమారస్వామి, వంగ లక్ష్మిపతి గౌడ్, అక్బర్ అలీ, మార్కండేయ, టైసన్ శ్రీనివాస్, కచ్చకాయల సదానందం, బోర జగన్మోహన్ తదితరులున్నారు.

# ప్రభుత్వం పెన్షనర్ల సంక్షేమానికి ఎంతో కృషి





**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం పెన్షనర్ల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల క్లబ్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పెన్షనర్స్ డే వేడుకల్లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.పెన్షనర్స్ భవనంలో ఆడిటోరియం నిర్మాణానికి 5 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది.హెల్త్ కార్డు విషయంలో కొంత అసంతృప్తిగా ఉన్న ఈ విషయాన్ని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుకు తెలియజేయడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మొత్తంలో పెన్షన్‌లు ఇస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.వైద్యపరంగా ఏ అవసరం ఉన్న అందరికి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటానని,మీ ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగరాజం, అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ,కార్యదర్శి రవీందర్, క్యాషియర్ మల్లికార్జున్, యూనిట్ 1,2 అధ్యక్షులు రవీందర్,బాల మురళీకృష్ణ,స్టేట్ కౌన్సిలర్ అశోక్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి

**- వేములవాడ డిఎస్పి నాగేంద్రచారి**



**చందుర్తి, ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షనకు ప్రత్యేక కృషిచేస్తానని వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి అన్నారు. శనివారం చందుర్తి పోలీస్ స్టేషన్‌ను సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షనకు పోలీసులు అన్ని విధాలుగా కృషిచేస్తున్నారన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పేదలకు పోలీసుశాఖ అన్ని వేళలో అండగా ఉంటుందని అన్నారు. పోలీసులు కూడా సమాజ సేవలో ముందుంటారన్నారు. మండలంలో ఎక్కడైనా అసాంఘీక కార్యకలాపాలు చోటుచేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాజంలో పోలీసులు చేస్తున్న సేవలకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ జిల్లెల్ల రమేష్ పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో ఎదురులేని శక్తిగా బిఆర్ఎస్ ఎదగాలి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశ రాజకీయాల్లో ఎదురులేని రాజకీయ శక్తిగా బిఆర్ఎస్ ఎదగాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శ్రీవారిని వేడుకున్నారు. 7శనివారాలు తలనీలాల సమర్పణ, తిరుమలేశుని దర్శనంలో భాగంగా 7వ శనివారం తిరుమల క్షేత్రాన్ని ఆయన దర్శించుకున్నారు. అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడక దేవస్థానానికి చేరుకొని తలనీలాలు సమర్పించి, స్వామివారిని దర్శించుకొని మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గుణాత్మక మార్పు కోసమే బిఆర్ఎస్ పార్టీని సిఎం కెసిఆర్ ఏర్పాటు చేశారని అన్నారు. సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో రాణించాలని ఈ సందర్భంగా మొక్కుకున్నారు. నిరంతరం రామగుండం కోసం శ్రమిస్తున్న తనకు మరో అవకాశం ప్రజలు కల్పించేలా దీవించాలని వేడుకున్నారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, కొప్పుల ఈశ్వర్‌లు ఆయురారోగ్యాలతో ఉండేలా కరుణించాలని మొక్కుకున్నారు.

# పారదర్శకంగా సెస్ డైరెక్టర్ అభ్యర్థులను ఎంపిక చేశాం

**- ఎమ్మెల్యే రమేష్‌బాబు**

**చందుర్తి, ప్రభాతవార్త :** సిరిసిల్ల సెస్ ఎన్నికల్లో పారదర్శకంగా డైరెక్టర్ అభ్యర్థులను ఎంపిక చేసామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో బిఆర్ఎస్ బలపరుస్తున్న సెస్ అభ్యర్థి పొన్నాల శ్రీనివాసరావుకు మద్దతుగా శనివారం పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ సెస్ వినియోగదారులకు పారదర్శకంగా అంకిత భావంతో సేవలు చేయడానికి సహకార సంఘ సూత్రాలను, ఆశయాలను సంపూర్ణంగా అమలుపరచడానికి శక్తివంచన లేకుండా కృషిచేయడానికి సంసిద్ధమైన వ్యక్తులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సహకార సంఘాలకు నష్టం వాటిల్లే విధంగా వ్యక్తులు వున్నారని వారికి అడ్డుకట్ట వేయాలన్నారు. మా పార్టీలో వారు తప్పు చేసినా సహించబోమని వారిని కూడా దూరం పెడతామన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సెస్‌ను పూర్తిగా పునరుద్దరణ చేస్తామన్నారు. సెస్ వినియోగదారుల వద్దకు వెళ్లి వాస్తవాలను వెల్లడించాలన్నారు. రైతుబంధు త్వరలో జమ కానుందన్నారు. సెస్ ఆధునీకరణకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. 52 సంవత్సరాల చరిత్రగల సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ(సెస్)ను కాపాడుకుందామని వినియోగదారులకు అంకితభావంతో పారదర్శకంగా సేవ చేద్దామన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన ఉచిత, నాణ్యమైన నిరంతర విద్యుత్‌తో పాటు రైతాంగానికి సాగునీరు, రైతుబంధు, రైతుబీమా, పంటల కొనుగోలులాంటి సౌకర్యాలను ఏర్పాటు చేసి రైతులకు వెన్నుదన్నుగా వున్న విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా పల్లె అర్హులందరికీ ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి తదితర సంక్షేమ కార్యక్రమాల విషయాన్ని తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, ప్యాక్స్ ఛైర్మన్‌లు తిప్పని శ్రీనివాస్, కిషన్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సవాల్లో స్థానిక కళాకారులకూ అవకాశం కల్పించాలి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ప్రతియేటా నిర్వహించే త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు, శరన్నవరాత్రి ఉత్సవాలు, మహాశివరాత్రి ఉత సవాల్లో గ్రామీణ, స్థానిక కళాకారులకు అవకాశం కల్పించాలని జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు యెల్లా పోశెట్టి కోరారు. శనివారం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయ ఈవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య గత మూడు మాసాల క్రితం ఏర్పడి ఎన్నో కార్యక్రమాల ద్వారా కళాభిమానులకు, ప్రజలకు చేరువైందన్నారు. శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం వారు సంస్కృతిక సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ కళాకారులకు చేయూతనిస్తూ ముందడుగు వేస్తున్నది అని అన్నారు. ఇట్టి ఉత్సవాల్లో గ్రామీణ, స్థానిక కళాకారులకు అవకాశం కల్పించాలని, అలాగే నిరంతర భజన కార్యక్రమంలో కళాకారులకు చేయూతనిచ్చే విధంగా కొందరిని నియమించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, కళాకారులు ఉన్నారు.

# బిఆర్ఎస్ సెస్ అభ్యర్థి దార్నం ఔదార్యం...

**- పసిపాప వైద్యానికి సిరిసిల్ల టౌన్-2 సెస్ డైరెక్టర్ అభ్యర్థి దార్నం లక్ష్మీనారాయణ ఆర్థికసాయం - వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు అందజేత**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల టౌన్-2 సెస్ డైరెక్టర్ అభ్యర్థి దార్నం లక్ష్మీనారాయణ తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. తంగళపల్లి మండలంలోని అంకుశపూర్ గ్రామానికి చెందిన ఎండి ఇమామ్ కూతురు నజరీన్ ఆసుపత్రిలో ఆరోగ్యం బాగాలేక చికిత్స పొందుతుంది. ఇమామ్ నిరుపేద కావడంతో వైద్య ఖర్చుల కోసం ఆర్థికసాయం అందించాలని వేడుకోగా విషయాన్ని తెలుసుకున్న దార్నం లక్ష్మీనారాయణ పసిపాప వైద్య ఖర్చుల కోసం 10 వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఆర్థికసాయం అందించి తన కూతురు ప్రాణాలను కాపాడిన దార్నం లక్ష్మీనారాయణకు ఇమామ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కుంటయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కనకయ్య, నాయకులు అడగట్ల భాస్కర్, కురుమ రాజయ్య, పర్శరాములు, బాలయ్య తదితరులు ఉన్నారు.

# చాపకింద నీరులా ఏళ్ల బాల్‌రెడ్డి ప్రచారం



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలో సెస్ డైరెక్టర్ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏళ్ళ బాల్‌రెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సెస్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే అన్ని పార్టీలకంటే ముందుగా కాంగ్రెస్ పార్టీ ఏళ్ళ బాలరెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంతో తనకు ప్రత్యర్థిగా పోటీలో ఎవరుంటారని ఆలోచించకుండా చాపకింద నీరులా మండలంలో ప్రచారం కొనసాగిస్తూ ప్రత్యక్షంగా ఓటర్లను కలుస్తూ తనకే ఓటువేయాలని అభ్యర్థిస్తూ ముందుకు వెళుతున్న క్రమంలో అత్యధిక 1458 ఓట్లు కలిగిన ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున ఏళ్ళ బాల్‌రెడ్డి ప్రతీ ఓటరు ఇంటికి వెళ్ళి గడప గడపకు ప్రచారం నిర్వహిస్తూ ఎలాంటి హంగు ఆర్భాటాలకు తావివ్వకుండా ప్రత ర్థుల ఊహలకు కూడా అంతుచిక్కకుండా వ్యూహాలను పాటిస్తూ చాపకింద నీరులా ప్రచారం నిర్వహించారు.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ ఏనుగుల కనకయ్య



**వేములవాడ, ప్రభాతవార్త :** మాజీ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల లక్ష్మిలు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యంలు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పెటుబడీదారుల పార్టీలలో విసుగు చెందిన నాయకులు పేదల, బడుగు బలహీన వర్గాల పార్టీ అయిన కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. సేవ చేసిన వారిని అక్కున చేర్చుకునే గొప్ప చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. నమ్మకంతో పార్టీలో చేరిన కనకయ్యకు అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ ఎన్నికల్లో నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# టిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి దళితమోర్చా అధ్యక్షులు

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షుడు లింగంపెల్లి బాబు వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు సమక్షంలో శనివారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. బాబు బిజెపి దళితమోర్చా మండల అధ్యక్షులుగా కొన సాగుతున్నారు. బాబు సెస్ డైరెక్టర్‌గా బిజెపి పార్టీ తరపున నామినేషన్ వేశారు. పార్టీలో సముచిత స్థానం దక్కడం లేదని మనస్తాపంతో ఎమ్మెల్యే రమేష్‌బాబు సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలను చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య, సెస్ డైరెక్టర్ అభ్యర్థి పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు న్యాత జార్జి, కొండ లక్ష్మణ్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి,



మల్యాల గంగనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ టౌన్ సెస్ డైరెక్టర్ అభ్యర్థి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ టౌన్ సెస్ డైరెక్టర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ నామాల ఉమ లక్ష్మీరాజం శనివారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా నాలుగవ వార్డులో మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నామాల ఉమ మాట్లాడుతూ సెస్ డైరెక్టర్‌గా తనను గెలిపిస్తే విద్యుత్ సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సెస్ వినియోగదారుల విద్యుత్ సమస్యలు పరిష్కారం కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే సాధ్యమవుతుందని, సెస్ డైరెక్టర్‌గా ఒక్క అవకాశం కల్పిస్తే సెస్ వినియోగదారులకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, మాజీ సెస్ డైరెక్టర్‌లు పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, జడల శ్రీనివాస్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు, పట్టణ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి అండగా కాంగన్ వాటర్ డిస్ట్రిబ్యూటర్స్

**- డబుల్ కాట్ మంచం, బెడ్స్, డ్రెస్సింగ్ టేబుల్ అందజేత**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామానికి చెందిన ములిగే జ్యోతి అనే నిరుపేద యువతి వివాహానికి కాంగన్ వాటర్ డిస్ట్రిబ్యూటర్స్ గోగు మల్లేశం యాదవ్, కూతురు సత్యం రెడ్డి, కూతురు తిరుపతిరెడ్డి, గుండవేణి బాలయ్య యాదవ్‌లు ఆర్థికచేయూత అందించారు. సుమారు 15 వేల రూపాయల సామాగ్రి డబుల్ కాట్ మంచం, బెడ్స్, డ్రెస్సింగ్ టేబుల్ అందజేశారు. ఈ సందర్భంగా వివాహానికి సాయం అందించిన కాంగన్ వాటర్ డిస్ట్రిబ్యూటర్స్‌కి జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.

# రామన్నపల్లెలో జోరుగా సెస్ ఎన్నికల ప్రచారం



**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల టౌన్-2 సెస్ డైరెక్టర్ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దార్నం లక్ష్మీనారాయణ రామన్నపల్లెలో ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు లక్ష్మీనారాయణను ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిలు బొల్లి రామ్మోహన్, జక్కుల రవీందర్, ఏసిరెడ్డి రామ్‌రెడ్డి, మిరల భాస్కర్ యాదవ్‌లు కోరారు. ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్-2 డైరెక్టర్ స్థానాన్ని భారీ మెజారిటీతో గెలిపించి మంత్రి కేటిఆర్‌కు కానుక ఇవ్వాలని ఓటర్లను, గ్రామస్తులను అభ్యర్థి దార్నం లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రంగయ్య, ఉపసర్పంచ్ బాపురెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆత్మకూరి శ్రీనివాస్, శ్రీశైలం, తిరుపతి, సాయిరాం, మందాటి శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సెస్ ఓటర్లను ఓటు అభ్యర్థించిన చిక్కాల రామారావు

**- పెద్ద మనసుతో సెస్ డైరెక్టర్‌గా ఆశీర్వదించాలని విజ్ఞప్తి**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లిలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సెస్ డైరెక్టర్ అభ్యర్థి, మాజీ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఎన్నికల ప్రచారం చేశారు. మండల కేంద్రంలో సెస్ ఓటర్లను కలిసి తనకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పెద్ద మనసుతో సెస్ డైరెక్టర్‌గా ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ లబ్దిదారులకు శిక్షణ

**కథలాపూర్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్దీకరణ పథకం పీఎం ఎఫ్ఎంఈ కింద ఫుడ్ ప్రాసెసింగ్ లబ్దిదారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో కోరుట్ల, కథలాపూర్ మండలాల లబ్దిదారులు పాల్గొనగా, డీఎల్‌టీఎస్ పి.నరహరి, శ్రీనివాస చక్రవర్తి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహార ఉత్పత్తి సంస్థలను బలోపేతం చేయడం పీఎం ఎఫ్ఎంఈ కింద గరిష్టంగా రూ. 10లక్షల లోన్ సౌకర్యం, 35శాతం సబ్సిడీ సౌకర్యాన్ని కల్పించడం సాంకేతికంగా సంస్థగతంగా సహాయ చేయడం, ఎఫ ఎస్ఎస్ఏఐ యూడీవైఒజీ, ఆధార్ మొదలైన లైసె న్స్‌లను ఇప్పించడం ఉత్పత్తిలో నవీకరణ సాంకేతిక పరిజ్ఞానం, మిషనరీ, బ్రాండింగ్ లేబలింగ్, ప్యాకింగ్, ప్రాసెసింగ్ నాణ్యత పరిశుభ్రత, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పి చడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ సుధీర్, డీపీఎం వెంకటేష్, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్, కోరుట్ల ఏపీయం ఆనం శంకర్‌లు పాల్గొన్నారు.




# బైపాస్ రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలని ఎమ్మెల్యేకు వినతి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మండలంలోని వివిరావుపేట నుండి రేగుంట గ్రామం వరకు బైపాస్ రోడ్‌ను బిటి రోడ్డుగా మార్చడానికి నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు జోగుల మమత రాజేష్, బిట్ల సరోజన నరేష్, కుందేళ్ళ నర్సయ్య, ఎంపిటిసిలు సుజాత శ్రీనివాస్, గుగ్లావత్ భూమి రాజేంధర్, ప్రజాప్రతినిదులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైస్ షర్మిల జన్మదిన వేడుకలు


**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



వైఎస్సార్ టీపీ అధినేత్రి షర్మిలరెడ్డి జన్మదిన వేడుకలను కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ చెదలు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక మాతృ సంస్కృతీ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షర్మిల ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొలివెట్టి శశికుమార్, వంగ సంతోష్, చెదలు రుతిక్, తరి ఉదయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# విష్ణుమూర్తి అవతారంలో శివుడు

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీమహదేవ స్వామి ఆయంలో ధనుర్మాసం సందర్భంగా మహదేవ స్వామి విష్ణు మూర్తి అవతారంలో దర్శన మిచ్చాడు. ఆలయంలో అర్చకులు పాలెపు భరద్వాజ శర్మ శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గెల్లె గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో శ్రీమంతాలు

**రాయికల్, ప్రభాతవార్త**



పట్టణలోని 8వ అంగన్‌వాడీ కేంద్రంలోన 9నెలల గర్భిణీలకు శ్రీమంతాలు చేపట్టారు. గర్భిణీలు ప్రసవ సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ప్రసవాలకు అందుబాటులో వాహనం, ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆస ్పత్రుల్లో ప్రసవాలు పొందాలని సూచించారు. అనంతరం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భినీలు మౌనిక, అంగన్‌వాడీ టీచర్లు మిట్టపెల్లి పద్మ, ఆయా సుభద్ర, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు టి షర్ట్స్ అందించిన బొద్దుల

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలోని హమాలీ కార్మికులు డ్రెస్ కోడ్ అందించాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి శనివారం కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంటేశం,జిల్లా కార్యదర్శి చాతల్ల కాంతయ్య ద్వారా టీ షర్టులను అందజేశారు. అడిగిన వెంటనే టీ షర్ట్ అందించిన జడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్‌కు హమాలీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం ఎలిగేడు కార్యదర్శి శ్రీనివాస్,టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ జెట్టి సతీష్,బొద్దుల సాయినాథ్,మేకల సతీష్,మద్దెల సదులతో పాటు హమాలీలు రైతులు పాల్గొన్నారు.

# కల్తీ ఎరువులు మందులను అమ్మితే కఠిన చర్యలు తప్పవు వ్యవసాయ అధికారి ప్రత్యూష

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఫర్టిలైజర్ షాపు లో యజమానులు కల్తీ ఎరువులు కల్తీ మందులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ప్రత్యూష అన్నారు. శనివారం విజిలెన్స్ సిఐ అమృతరెడ్డి,తహసీల్దార్ దినేష్ రెడ్డిలతో కలిసి జూలపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల దుకాణదారులు డీలర్లు సాక్ రిజిస్టర్ ధరల పట్టికను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. కాల పరిమితి అయిన పురుగుల మందులను గడ్డి మందులను నిషేధించబడిన గ్లాకోసైట్ మందును దిక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# బాలికలు సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

## పోత్కపల్లి ఎస్సై మహేందర్

**ఓదెల,ప్రభాతవార్త :**




బాలికలు చదువుతోపాటు సమస్యలను ఎదుర్కొనే ధైర్యంగా ఉండాలని పొత్కపల్లి ఎస్సై మహేందర్ అన్నారు. శనివారం జెడ్పీహెచ్ఎస్ ఓదెల పాఠశాలలో గర్ల్స్ చైల్డ్ ఎంపవర్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి తమకున్న ప్రతిభ ద్వారా ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. సమస్య వచ్చినప్పుడు అధైర్య పడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిటీ ఇన్చార్జి షీటీం ఇన్చార్జి ప్రవళిక ఇన్చార్జి హెచ్ఎం యూసఫ్,విద్యాకమిటీ చైర్మన్ వెంటేశ్వర్లు,చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ శారధ,ఉపాధ్యాయులు అశోక్,ప్రాన్సిస్ రెడ్డి,మోహన్రాజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాసరావు ప్రచారం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం మూడపల్లి, మర్రిగడ్డ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ సెస్ డైరెక్టర్ అభ్యర్థి పొన్నాల శ్రీనివాస్‌రావు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ఎంపీపీ బైరగోని లావణ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్‌లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, గ్రామ సర్పంచులు చిలుక అంజిఆబు, దుమ్మ అంజయ్య, రాపల్లి గంగాధర్, కమలాకర్‌రావు, ఎంపిటిసిలు దారం కావ్య బాల్‌రెడ్డి, నాయకులు బైరగోని రమేష్, బత్తుల కమలాకర్, జానీ, కట్కూరి ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి నుండి మండేపల్లి గ్రామా నికి వెళ్లే దారిలో రాజప్ర పూల్లారెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద గుర్తుతెలియిన వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన బుర్ర రాజేశం గౌడ్(55) మండేపల్లి గ్రామం లోని తన కూతురిని చూసేందుకు వచ్చి తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా రాజప్రపుల్లరెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గోదావరిఖని కల్యాణ్‌నగర్‌లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ హాజరై ప్రారంభించారు. విద్యార్థులు తమ ఇళ్లలో నుంచి తెచ్చిన సుమారు వంద వెరైటీల పిండి వంటలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అమ్మకాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల సలహాదారులు దయానంద్ గాంధీ, స్కూల్ ప్రిన్సిపాల్ గాలి సునీత, ఇన్‌ఛార్జిలు దాసరి అరుణ, అనిత తదితరులున్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కళ్యాణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి ఆరోపించారు. విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శనివారం విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని జన్కాపూర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏ.ఓ. రఫతుల్లాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల యొక్క ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ 3500 కోట్లు పెండింగ్‌లో ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రాసపుట్టు రమ్య, దుర్గం అజయ్, జిల్లా సహాయ కార్యదర్శి వైష్ణవి, జిల్లా కోశాధికారి గోలేటి ప్రదీప్, జిల్లా కమిటి సభ్యులు రమేష్, కోటేశ్వర్, జాడి విలాస్, నితిన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆ శాఖ డైరెక్టర్ బలిరాంను కోరారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాత డీఎంఎఫ్‌టి నిధులు విడుదల చేయాలని, తిర్యాణి మండలంలోని పునరావాస గ్రామాలకు చెందిన 34 జీవో ద్వారా నియామకమై మందమర్రి ఏరియాలో బదిలీ వర్కర్స్‌గా పనిచేస్తున్న వారిని దగ్గరలోని గోలేటి, అబ్బాపూర్‌లో మైన్‌లలో తీసుకోవాలని, సింగరేణి పరిధిలోని గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, ఆసిపాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్,కమ్యూనిటిహాల్స్, కల్వర్టుల నిర్మాణము, వివిధ అభివృద్ధి పనులకు డీఎంఎఫ్‌టి నిధులు మంజూరు చేయాలని, పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



## ఎకరానికి 15 వేలు రైతుబంధు ఇస్తాం

### ... టిపిసిసి సభ్యుడు గణేష్

**జైనూర్,ప్రభాతవార్త :**

రైతుబంధు పథకంలో సంవత్సరానికి ఒక ఎకరానికి 15 వేలు రైతుబంధు ఇస్తాం అని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యుడు, ఆసిఫాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాథోడ్ గణేష్ అన్నారు. శనివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మండలంలోని రాసిమెట్ట, భుసిమెట్ట గ్రామ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి రైతులు, ప్రజలు, నిరుద్యోగులు పడుతున్న కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే రైతులపై ఉన్న రైతు రుణం ఏకకాలంలో రూ. రెండు లక్షలు మాఫీ చేస్తాం అని అన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డ్ కలిగిన ప్రతీ కుటుంబానికి రూ. వేయి రూపాయలు అందించే పథకం అమలు చేస్తామని అన్నారు. అనంతరం జమ్ని ఎంపిటిసి లాల్యాడె మహేదేవ్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల అధ్యక్షుడు ముఖిద్, పార్టీ సీనియర్ నాయకుడు రాఫిక్, యువ నాయకుడు తౌఫిక్ పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్‌టిపి పార్టీ అధినేత్రి షర్మిలమ్మ జన్మదిన వేడుకలు

**జైనూర్,ప్రభాతవార్త :**

వైఎస్సాఆర్ టిపి పార్టీ అధినేత్రి షర్మిలమ్మ జన్మదిన వేడుకలు శనివారం జైనూర్ మండల కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు భూక్య గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వహిద్‌ఖాన్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ త్వరలో పార్టీ అధినేత్రి కుమ్రం భీం జిల్లాలోని అన్ని మండలాల్లో బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సమక్షంలో సుమారు వంద మంది యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గౌరి కొలామ్ గూడా గ్రామ పంచాయతీ చెక్ పవర్ వార్డు మెంబర్ ఖ్యామొద్దీన్, కెరమెరి మండల అధ్యక్షుడు బానోత్ తిరుపతి, జిల్లా ప్రచార అధ్యక్షుడు పవర్ హన్మంతులు ఉన్నారు.



## 4వ రోజుకు చేరిన హమాలీల నిరవధిక సమ్మె

**బెజ్జూర్,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ఈనెల 14వ తేదీన ప్రారంభించిన నిరవధిక సమ్మె శనివారంతో 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమకు చార్జీలు పెంచాలని, ఇప్పటి తమ చార్జీలతో కుటుంబ పోషణ భారంగా మారిందని హమాలీల సంఘం మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు తమకు చార్జీలు పెంచాలని, చార్జీల పెంపు జీవో వచ్చే వరకు నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమ్మెలో హమాలీలు గొర్లపల్లి వెంకటి,నాయిని శంకర్, నాయిని మారుతి,గణేష్,సతీష్,బాపురావు,రమేష్,గొంతయ్య,మల్లేష్ పాల్గొన్నారు.




# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## వాంకిడి నూతన ఎస్ఐగా సాగర్

**వాంకిడి,ప్రభాతవార్త :**

వాంకిడి ఎస్ఐగా దోలకాసి సాగర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన దీకొండ రమేష్ సిర్పూర్(టి)కి బదిలీ కాగా ఆయన స్థానంలో కాగజ్‌నగర్ ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ సాగర్ వాంకిడి ఎస్ఐగా బదిపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ ప్రతీ ఒక్కరు సహకరించాలని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పరిష్కరించేందుకు కృషిచేస్తామని అన్నారు. వాంకిడి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సాగర్‌కి జిల్లా అడిషనల్ ఎస్పి(అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## యువకులకు వాలీబాల్ కిట్ల పంపిణి

**బెజ్జూర్,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండలంలోని పాపన్‌పేట గ్రామంలో శనివారం ఎస్ఐ వెంకటేష్ గ్రామంలోని యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా యువకులు ఆటల్లో రాణించాలని ఆయన అన్నారు. ఆటల వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం దృఢమవుతుందని, చెడు వ్యసనాలకు లోనై ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని, ఉన్నత చదువులు చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్లు రానున్నందున ఆత్మ విశ్వాసంతో, దృఢసంకల్పంతో పరీక్షలకు సన్నద్ధమైన ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజాడి శేఖర్,గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.



## కుష్టిఘాట్ వద్ద మద్యం లారీ బోల్తా

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

మండలంలోని కుష్టిఘాట్ వద్ద మద్యం లారీ బోల్తా పడింది. దీంతో రోడ్డుపై మద్యం సీసాలు పడిపోయాయి. డ్రైవర్ అతివేగం వల్లే ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. ఈవిషయం తెలుసుకున్న ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



# ఇదేం సర్వసభ్య సమావేశమో ఏమో..

## గ్రామంలోని సమస్యలు చెప్పడానికి సర్పంచ్లు ఏ రాలే..

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఎక్కడి సమస్యలు అక్కడే సమస్యలను పరిష్కరించేందుకునే వేదిక సర్వసభ్య సమావేశం ప్రతి రెండు నెలలకోసారి నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి స్థానిక సమస్యలను అధికారుల ముందు ఉంచడానికి వస్తారు కానీ శనివారం తలమడుగు మండల అధ్యక్షురాలు కళ్యాణలక్ష్మీ రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వే సమావేశానికి మండలంలో 28 గ్రామ పంచాయతీ ఉండగా కేవలం ఎనిమిది 8 సర్పంచులే రావడం చాలా బాధాకరం. గ్రామాల్లో ఉన్న సమస్యలపై రెండు నెలలకోసారి దొరికే ఒక వేదిక ఈ సర్వసభ్య సమావేశం దీనికి కూడా ఈ ఒక్క రోజు సమయం కేటాయించ కపోతే ప్రజల సమస్యల కోసం ఆ సర్పంచులు ఏం పోరాడుతారని ప్రజలకు ఎలా న్యాయం చేస్తారు. ప్రజల సమస్యలు ఎక్కడికక్కడే నిలుచుకుంటాయి. వారి సమస్యల కోసం నిర్వహించే ఈ సమావేశానికి రాకపోవడం అనర్హులుగా పలువురు అంటున్నారు. ప్రజా ప్రతినిధులే కాదు కొంత మంది అధికారులు కూడా రాకపోవడంతో అధికారులకు నోటీసులు జారీ చేస్తామని ఎంపీపీ జడ్పీటీసీ, ఎంపీడీఓలు అన్నారు. వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు వారి వారి గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల ముందు పెట్టారు. 24 గంటల కరెంటు అని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడానికి పనికొస్తుంటుందని, తప్ప ఏ రోజు కూడా 24 గంటల కరెంటు అటు రైతులకు ఇటు ప్రజలకు అందడం లేదని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. మిషన్ భగీరథ పనుల గురించి మాట్లాడడమే వేస్ట్ అని భావిస్తున్నామని ఆయా గ్రామాల సర్పంచులు అన్నారు. ఖోడద్ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో గత రెండు మూడు నెలల నుంచి చాలా అవస్థలు ఎదుర్కొంటున్నామని గ్రామంలో ఏ చిన్న ప్రాబ్లం వచ్చిన మండల కేంద్రానికి రావడం ఉందని వెంటనే మా గ్రామానికి ఏఎన్ఎంను వేయించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన దళిత బంధు పథకంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయని గ్రామంలో మండలంలో కమిటీలు వేసి నిరుపేద కుటుంబాలకు జెన్యూన్ కుటుంబాలను చూసి దళిత బంధు పథకాన్ని వారికి ఇవ్వాలని సర్పంచ్ సమాచారం లేకుండా ఏది చేసిన గ్రామ సభ నిర్వహించి నిరుపేద దళితులకు దళితబంధు ఇవ్వాలని తలమడుగు సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో 25లక్షలతో అంబేద్కర్ భవన్ కోసం సాంక్షన్ కావడం జరిగిందని కానీ ఇప్పటికీ ఆ భవనం కాకపోవడం చాలా బాధాకరమన్నారు. కేసీఆర్ కిట్టు రెండు కానుపులకే లభిస్తుందని, మూడోసారి కేసీఆర్ కిట్టు ఇవ్వబడదని డాక్టర్ వంశీ తెలిపారు. దండోరి చెక్కుల సమయంలో సమాచారం లేకుండా ఇవ్వడంతో చెక్కులను అందజేయడం పట్ల మండలంలోని నాయకులు మధ్య గొడవలు జరిగాయని ట్రావెల్ వెల్ఫేర్ అధికారులు ప్రతి సమావేశానికి ప్రోటోకాల్ తప్పకుండా సమాచారాన్ని అందించాలని కోరారు. అనంతరం మండలంలో నూతనంగా ఎన్నికైనా విలేకరుల కమిటీ సభ్యులను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఎంపీఓ సంఘానికి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మండల ఎంపీఓ దిలీప్‌కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, ఎంపీడీఓ రామాకాంత్, ఎంపీఓ దిలీప్‌కుమార్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పెంచండి

## -ఐటీడీఏ పీఓ కె. వరుణ్‌రెడ్డి

ఉట్నూర్, ప్రభాతవార్త:

గిరిజన విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పెంచేలా విద్యాబోధన చేయాలని ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు.



శనివారం ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్ (బి) బాలికల, లక్షెట్టిపేట్ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసి అక్షర జ్యోతి కార్యక్రమం నిర్వహణను పీఓ పరిశీలించారు. ముందుగా స్టోర్ రూమ్‌లో రికార్డులను పరిశీలించి, ప్రతి రోజు వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. వంటగదిలో శుభ్రతను, సరుకులు, కూరగాయాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై ఉపాధ్యాయులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గదిలో సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులలో విద్యా ప్రమాణాల పెంపునకు ఐటీడీఏ ద్వారా అక్షర జ్యోతి కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనింగ్ కలెక్టర్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** తలమడుగు తహసీల్దార్ కార్యాలయాన్ని 2021 బ్యాచ్‌కి చెందిన ట్రైనింగ్ కలెక్టర్ శ్రీనిజ శనివారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ట్రైని కలెక్టర్‌కు తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ స్వాగతం పలికారు. రెవెన్యూ సంబంధిత విధులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తలమడుగులో పలు పెండింగ్ కేసులను పలు సమస్యలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు.



# ఉద్యమ నాయకుడికి ఘన సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జగిరిన బీసీల రాజ్యాధికార సభకు ఓయూ



నుంచి వచ్చిన ఎల్చల దత్తాత్రేయ ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి అంగ్ల సాహిత్యంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా బీసీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా బీసీ సంఘాల అసోసియేట్ అధ్యక్షులు చిక్కల దత్తు, జిల్లా బీసీ జనరల్ సెక్రటరీ కో రెడ్డి, పార్థసారథి, జగదీశ్వర్, బీసీ యువజన సంఘాల అధ్యక్షులు ప్రమోద్, శ్రీనివాస్, విజయ్, అంజన్న యాదవ్, సంతోష్ పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి

## -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

పెన్షనర్ల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు తన వంతుగా పూర్తి సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే జోగురామన్న భరోసా కల్పించారు. పట్టణంలోని టీఎన్‌జీఓస్ భవనంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వందేమాతర గీతాన్ని అలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ప్రతినిధులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. సంఘం ప్రతినిధులతో కలిసి సమస్యల సాధనక తనవంతుగా పూర్తి సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మారెడ్డి, కిష్టయ్య, టీఎన్‌జీఓస్ అధ్యక్షులు సంద అశోక్, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ అధ్యక్షులు దేవిదాస్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

# టీఆర్ఎస్, బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## -బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్

జైనథ్, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ నాయకులు, ముఖ్యమంత్రి కోరట గ్రామానికి 216 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని ఇచ్చిన హామీలను వెంటనే నేర్చుకోవాలని, లేనిపక్షంలో ధర్నా, ఆందోళన కార్యక్రమాలను చేపడతామని బీజేపీ జిల్లా




అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. గిమ్మ గ్రామం నుంచి కోరట, చనాకా గ్రామాలను కలిపే రోడ్లను వెంటనే పురుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో వాగ్ధానాలు చేశారు.. స్వయాన ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే 2016లో హామీలు ఇచ్చారన్నారు. కానీ ఏండ్లు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేయకుంటే వచ్చే రోజులలో జోగురామన్న ఇల్లు ముట్టడిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాందాస్, వామస్, అంకత్, రమేశ్, రత్నాకర్‌రెడ్డి, దినేష్ మటోలియా, ముకుంద్‌రావు, మేస్రం కృష్ణ, రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదవ రోజు ప్రశాంతంగా పోలీసు దేహదారుఢ్య పరీక్షలు

## - జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సంబంధించిన రెండ ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న శారీరక దేహదారుఢ్య పరీక్షలు తొమ్మిదవ రోజు స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ మైదానంలో ప్రశాంతంగా పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తొమ్మిదవ రోజు 1470 అభ్యర్థులు రావాల్సి ఉండగా, 1292 మంది అభ్యర్థులు హాజరై 178 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. హాజరైన అభ్యర్థులలో 666 అభ్యర్థులు అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత పొంది చివరి రాత పరీక్షకు అర్హత సాధించారు. అభ్యర్థులలో ఎక్కువ శాతం అభ్యర్థులు పరుగు పందెం, లాంగ్ జంప్లలో విఫలం చెందుతున్నారని, సరైన శిక్షణ, ఉద్యోగ ం సాధించాలనే లక్ష్యంతో ఉన్న అభ్యర్థులు మాత్రమే ఉత్తీర్ణత పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సి సమయ్ జాన్ రావు, డీఎస్పీలు ఉమేందర్, ఎన్ఎస్వి వెంకటేశ్వరరావు, ఎస్ ఉపేందర్, సీహెచ్ నగేందర్, ఐ జీవన్‌రెడ్డి, ఎస్ సుందర్‌రావు, పోలీసు కార్యాలయం ఏవోయూనూస్ అలీ, సూపరింటెండెంట్లు జోసెఫిన్, ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మన ఊరు మనబడి పనుల పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

నిర్మల్ జిల్లా ప్రతినిధి, పభాతవార్త :

మన ఊరు మనబడి కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో శనివారం రోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా అంచనా వేయబడిన నిధులు, ఖర్చుపెట్టబడిన నిధులు, వాటిపై వివరాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా పనులు ఎంత వరకు పూర్తయినవి, వాటి పురోగతిపై కలెక్టర్ అధికారులను అడిగి



తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఏవైనా పెండింగ్ బిల్లులు ఉంటే తొందరగా పూర్తి చేసుకోవాలని అధికారులకఉ ఆదేశించారు. ఎవరూ కూడా పనులలో అలసత్వం వహించ రాదని, అలసత్వం వహిస్తే సంబ ంధిత అధికారులతో తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, డిఈవో రవీంధర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

### - జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్

ముధోల్, ప్రభాతవార్త :



రైతులకు నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ అన్నారు. శనివారం ముధోల్, తానూర్‌లోని విత్తన, ఎరువుల విక్రయ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన షాపులోనఇ స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్‌బుక్ తదితర రికార్డులను తనిఖీ చేశారు. పురుగుల మందు దుకాణంలో పురుగుల మందులు, విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీలర్లు నాణ్యమైన విత్తనాలను రైతులకు అమ్మాలని విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మినప్పుడు రైతులకు రశీదు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు సైతం విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రశీదు తీసుకుని భద్రపర్చుకోవాలనానరు.

## అనిల్ జాదవ్‌కు ఘన సన్మానం

నేరడిగొండ, ప్రభాతవార్త:



నాగోబా ఆలయ సమావేశంలో నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈసమావేశానికి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జడ్పీటీసీ అనిల్ జాదవ్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కనీస వసతులు కల్పించాలి

జైనథ్, ప్రభాతవార్త:



జైనథ్ మండల కేంద్రంలోని కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. వారికి మద్దతుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సుహాసినిరెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సుహాసినిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగు పర్యాయాలుగా పాఠశాలను సందర్శించి విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి మీడియా సాక్షిగా ఎమ్మెల్యేకు తెలియజేసిన ఇప్పటి వరకు ఎలాంటి స్పందనలేదని, పాఠశాలకు వచ్చిన ప్రతిసారి మరుగుదొడ్లు పూర్తి చేస్తామని హామీ ఇస్తున్న ఇప్పటి వరకు సాక్షాత్తు స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న చదువుకున్న పాఠశాలలో ఇలాంటి పరిస్థితి ఉంటే ఎలా అని ప్రశ్నించారు. వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు రోడ్డుపై బైటాయించడంతో దాదాపు రెండు కిలో మీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోవడంతో సుహాసినిరెడ్డిని, బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## నిర్మల్ వాసికి ప్రతిష్టాత్మక డాక్టరేట్ పురస్కారం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

ఆధ్యాత్మిక చింతనలో భక్తిమార్గాన సేవే లక్ష్యంతో సేవా కార్యక్రమాలను నిర్వహించిన నిర్మల్‌కు చెందిన కనపర్తి విఘ్నేష్ ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నాడు. కరోనా విపత్కర సమయంలో ధైర్యంగా ఎంతోమంది బాధితులకు రోగనిరోధకశక్తి మందులు ఆయుర్వేద మందులు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని నిర్వహించినందుకు గాను ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ తమిళనాడు యూనివర్సిటి సామాజిక సేవా విభాగంలో కనపర్తి విఘ్నేష్ సేవలను గుర్తించి ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ పురస్కారాన్ని అందజేశారు. విఘ్నేష్ ఈ పురస్కారం అందుకోవడం పట్ల అయ్యప్ప భక్తులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలను అందుకోవాలని వారు ఆకాక్షించారు.

## ఘనంగా జాతీయ పింఛన్‌దారుల దినోత్సవం

ముధోల్, పభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం జాతీయ పింఛన్‌దారుల దినోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వివిధ శాఖలకు చెందిన సీనియర్ ఉద్యోగులు అబ్దుల్ రబ్బాని, రమేష్, లక్ష్మణ్, జాకీర్, గంగారాం, బాబులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి సత్యనారాయణ, ముధోల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మంత్రి సాయన్న, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా సభ్యులు ధర్మపురి సుదర్శన్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేస్తున్నటువంటి సమ్మె ప్రజా పంపిణీ వ్యవస్థలో కార్మికులకు గౌరవ వేతనంతో కూడిన జీఓ వెంటనే అమలు చేయాలన్నారు. అమలు చేయని పక్షంలో సమ్మె చేపడుతామని అన్నారు.

## జాతీయస్థాయి టచ్ రగ్బీ సెవెన్స్ ఛాంపియన్ షిప్ పోటిలకు ఎంపిక

నస్పూర్, ప్రభాతవార్త:

నవంబర్ 11 నుండి 13 వరకు మెదక్ జిల్లాలోని చేగుంటలో జరిగిన టచ్ రగ్బీ సెవెన్స్ సబ్-జూనియర్ రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ బాలుర విభాగంలో మంచిర్యాల జిల్లా టిఎస్ఆర్‌డబ్ల్యూఆర్ఎస్ జెసి బాయ్స్ జైపూర్ స్కూల్‌కి చెందిన తాళ్ళపల్లి బానేష్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, జాతీయ స్థాయి టచ్ రగ్బీ పోటీలకు ఎంపికయ్యాడు. డిసెంబర్ 21 నుండి 22 వరకు గుజరాత్‌లోని ఐఐటి గాంధీ నగర్, పలాజ్‌లో జరిగే టచ్ రగ్బీ సెవెన్స్ జాతీయస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటాడని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి మహేష్ తెలిపారు.

నిర్మల్ వార్త

## టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహెమాన్‌కి సన్మానం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల (టీయూడబ్ల్యూజే ఐజేయూ) కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికై బెజ్జూర్ మండలంలోని కుకుడ గ్రామానికి మొదటిసారి శనివారం అబ్దుల్ రహెమాన్ వచ్చిన సందర్భంగా ఆయనకు ప్రజా ప్రతినిధులు,నాయకులు, గ్రామస్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహెమాన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కాం కొరకు ఎనలేని కృషి చేస్తున్నారని, భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఎం హెల్ప్‌లైన్ ఫౌండేషన్ చైర్మన్ ఎండి అహ్మద్, ఎంపిటిసి ఆత్రం సాయి,ఎంఈఓ రవితేజ, నాయకులు అబ్దుల్ రహమత్, ఖాజా మోయినుద్దీన్, జియా ఉల్ హక్, ఖదీర్ ఉల్ హక్,యాకూబ్, ఫారూఖ్, ఫైసల్, తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్ విద్యార్థుల శ్రమధానం

ముధోల్, పభాతవార్త :



ముధోల్ మండల కేంద్రం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛ భారత్‌లో భాగంగా శనివారం శ్రమ ధానం చేశారు. ప్రతీ ఒక్కరూ స్వచ్ఛతను అలవ ర్చుకో వాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేసి సమస్యలకు కారణం కాకూడదని సూచించారు. మనం చేసే చిన్న తప్పిదాల వల్ల భూమి, జలం, వాయు కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. పర్యావరణం మనకు అవసరమైన వనరులను అందిస్తుందన్నారు. మనం విడుదల చేసే వ్యర్థాలను శుద్ధి చేస్తుందని అన్నారు. పర్యావరణానికి మనం చేసే చిన్న చిన్న తప్పిదాల వల్ల బలహీనపడుతున్నదని తెలిపారు. ప్రతీ ఒక్కరూ విధిగా ఇంటి పరిసరాలను, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అవసరమైతే వారంలో ఒకరోజు శ్రమధానం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు సారథిరాజు, ఆచార్యులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనిల్ జాదవ్‌కు ఘన సన్మానం

నేరడిగొండ, ప్రభాతవార్త:



నాగోబా ఆలయ సమావేశంలో నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈసమావేశానికి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జడ్పీటీసీ అనిల్ జాదవ్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు

# వెలవెల బోతున్న పేరెంట్స్, టీచర్స్ మీటింగులు

**కూలి నాలికి వెళ్లే తల్లిదండ్రులు ప్రభుత్వం గౌరవ పారితోషికం అందించాలి**

**విద్యార్థుల విలువైన సమయం వృధా అవుతుంది**

**ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య అనుసంధానం పెంచి ప్రభుత్వ విద్యను బలోపేతం,పటిష్టం చేయుట కొరకు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రతి నెల మూడవ శనివారం రోజున ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయ,తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు ప్రక్రియను కొనసాగిస్తున్నది.విధి విధానాలు సక్రమంగా కొనసాగిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు.కానీ ప్రభుత్వ పాఠశాలల్లో చేరే పిల్లలు బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలే అధికంగా ఉంటారు.పిల్లల తల్లిదండ్రులు రోజు ఏదో కూలి,నాలి చేసుకుంటే తప్ప పూటగడువని స్థితిలో వున్న వాళ్ళ,అటువంటి వారిని సమావేశాలకు రావాలని ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎన్ని ప్రయత్నాలు చేసిన హాజరయ్యే తల్లిదండ్రుల శాతం 10 నుండి20 శాతం వరకు దాటడం లేదని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్య వాపో తున్నారు. పాఠశాల అవసరాలు, విద్యావిధానంపై సమగ్రమైన చర్చ సాగడం లేదనే అభిప్రాయం వ్యక్తమౌతున్నది.పైగా పాఠశాలలో వసతుల గురించి చర్చించిన వాటిని అమలు పరిచే నిధులకూర్పు అటు తల్లి దండ్రుల చేతిలో కానీ,ఇటు ఉపాధ్యా యుల చేతిలో కానీ లేదు.అధికారుల పర్యవేక్షణ కానీ మొదటి,రెండవ నెలలలో చర్చించిన అంశాలల్లో పురోగతి కాని కనిపించని తల్లి దండ్రులు పనులు మానుకుని సమా వేశాలకు వెళ్లడం వృధాగానే భావి స్తున్నారు. పేరెంట్స్ టీచర్స్ మీ టింగ్‌పై కొంతమంది తల్లిదండ్రులను అభిప్రాయం అడగగా వారు సంవత్సరం మొత్తం వ్యవసాయం పనులవడం వలన రెక్కాడితే కానీ డొక్కాడని బతుకులు మావి ప్రతినెల మీటింగ్ అంటే కుదరదని విద్యా సంవత్సరంలో గరిష్టంగా మూడు లేదా నాలుగు సార్లు మీటింగ్ నిర్వహిస్తే సరిపో తుందని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఇప్పటికైనా భేష జాలకు పోకుండా ఈ విషయమై పునరాలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యా య సంఘం తెలంగాణ జగిత్యాల జిల్లా శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నారు.

## రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా ఎస్సార్పీ3,3ఏ గని తనిఖీ

*నస్పూర్, ప్రభాతవార్త:*



శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ3,3ఏ గనిని శనివారం రోజున భూగర్భ గనులలో హాలేజి రోప్ ద్వారా బొగ్గు రవాణా రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ (ఆడిట్) నిర్వహించారు. ఈ కార్యంక్రమంలో మందమర్రి ఏరియా సేఫ్టి అధికారి బి.ఓదేలు, శాంతిఖని ప్రాజెక్ట్ ఇంజనీర్ సిహెచ్.బసవరాజు పాల్గొని తనిఖీ నిర్వహించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో ఎస్సార్పీ గ్రూప్ ఏజెంట్ గోపాల్‌సింగ్, డివై జియం ఎస్.సంతోష్ కుమార్, ఇంజనీర్ ఎస్ సాంబశివ రావు, సేఫ్టీ అధికారి ఇ.మహేందర్, పిట్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, వెంటిలేషన్ అధికారి అరుణ్ కుమార్, ఇంజనీర్ యు.సాయి శ్రావణ్, జూనియర్ సర్వే అధికారి పి.శ్రీనివాస్, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్స్, సూపర్ వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశ కార్యక్రమం

*కన్నెపల్లి, ప్రభాతవార్త:*



కన్నెపల్లి మండల కేంద్రంలో శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తలిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థుల ప్రగతి, మన ఊరు, మన బడి ప్రణాళిక, విద్యార్థుల సమస్యలు దాని పరిష్కార మార్గాల గురించి ప్రధానోపాధ్యాయులు శుభాష్ వారిని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. తదనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కన్నెపల్లి మండల జడ్పీటిసి కౌటారపు సత్యనారాయణ మాట్లాడుతూ నేటి బాలలే భావితరాలకు మంచి పౌరులు కావాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ముదుకు సాగాలని పేర్కొన్నారు. తదనంతరం పిల్లలకు రెండవ జత బడి బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ పులూరి రాజయ్య సురేఖ, ఉప సర్పంచ్ వెంకటేష్, ఎంపిటీసీ నెందుగురు సంతోష్ భారతి, యూత్ నాయకులు డాగయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించడం దురదృష్టకరం

**-ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ్యులు బాల్క సుమన్**

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:*



జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించడం దురదృష్టకరమని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజ కవర్గ శాసన సభ్యులు బాల్క సుమన్ అన్నారు. శనివారం అగ్ని ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్బంగా ప్రభుత్వ విప్,చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాను శివయ్య, మాను రాజ్యలక్ష్మి ఆలియాస్ పద్మ, కోటపల్లి మండలం కొండంపేట్ గ్రామానికి చెందిన మౌనిక, తన కూతుర్లు స్వీటీ, హిమబిందు సింగరేణి కార్మికుడు శాంతయ్య మృతి చెందడం జరిగిందని, ఈ ఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. ప్రమాదం పై విచారణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటూ అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు.

## సంపాదన సెలవులు సిసిఎల్ మంజూరుకై డిఇవోకు వినతి

*జగిత్యాల,ప్రభాతవార్త :*




2022 లో వేసవి సెలవులు పొందకుండా నిరో ధించిన ఉపాధ్యా యులకు అనగా మే-2022లో ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల నిర్వహణ, ఇంటర్మీ డియేట్ పరీక్షలు నిర్వహణతో సంబంధ మున్న ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యా యులకు,ఇతర సిబ్బందికి అధికారులు దామాషా ప్రకారం ఆర్జిత సెలవులను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకొనుటకు అదేవిధంగా దసరా సెలవులలో సిడబ్ల్యూఎస్ఎన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులలకు సిసిఎల్ మంజూరు కొరకు తగిన ఉత్తర్వులు ఇవ్వగలరని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ డిఆర్‌టిఎఫ్,జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్‌గౌడ్‌లు,జిల్లా విద్యాశాఖ అధికారి డా.బి.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయుటకు,సిసిఎల్ మంజూరుకు అనుగుణమైన అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటూ జిల్లా విద్యాధికారి పేర్కొన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భీమా పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

*ధర్మపురి, ప్రభాతవార్త :*



జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మపురి మున్సిపాలిటీలోని 11వ వార్డులో గల పదవీ విరమణ పొందిన ఉద్యోగులను 11వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సలహాలు, సూచనలు సమాజానికి చాలా అవసరమని, సమాజానికి వారి ప్రోత్సాహం ఉండాలని పేర్కొన్నారు. పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించడం కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని సదరు వార్డు కౌన్సిలర్ పద్మను అభినందించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ పద్మ మాట్లాడుతూ పెన్షనర్లను సన్మానించే అవకాశం లభించడం సంతోషంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఎల్ఐసి ధర్మపురిశాఖ మేనేజర్ ఇందారపు రాంకిషన్, లయన్స్ క్లబ్ బాధ్యులు జక్కు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ షర్మిల జన్మదిన వేడుకలు

*హాజీపూర్, ప్రభాతవార్త:*



వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల జన్మదినం సందర్భంగా హాజీపూర్ మండలంలోని ముత్యంపేట్‌లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఎదుట వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి పెండెం శ్రీలత మాట్లాడుతూ వైఎస్ షర్మిల తెలంగాణ ప్రజల కోసం ఎండనక వాననక ప్రజా ప్రస్థానం పాదయాత్ర చేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, నిరంతరం ప్రజల కోసం పాటుపడుతుందన్నారు. రాజన్న రాజ్యం రావాలంటే అది కేవలం షర్మిలతోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నీర్ల పద్మ, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గాదె సాయికిషోర్, ప్రచార కమిటి ఉపాధ్యక్షులు గర్రెపల్లి మనోజ్, జిల్లా ఉపాధ్యక్షులు సమీర్, తేజ, హాజీపూర్ మండల అధ్యక్షులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



టీఆర్‌నగర్‌కి చెందిన వీరభద్ర సంఘం అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం టీఆర్‌నగర్ మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్ యొక్క కాలు ఫ్రాక్చర్ కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట కౌన్సిలర్ చాంద్‌పాషా,సుమన్,కృష్ణమూర్తి,కాసిం,సారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు తొందరగా పూర్తి చేయాలి



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు తొందరగా పూర్తి చేయాలని, సకాలంలో బిల్లులు చెల్లించాలని అడిషనల్ కలెక్టర్ లోక్ బాడీస్ మంద మకరంద తెలిపారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వర్షకొండ, మూలరాంపూర్ గ్రామాలలో చేపట్టిన మన ఊరు-మన బడి, క్రీడ ప్రాంగణాలను, పల్లె ప్రకృతి వనం, నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31లోగా చేపట్టిన పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆధికారులకు సూచించారు. పూర్తయిన పనులకు బిల్లులు తొందరగా చెల్లించాలని ఆధికారులను ఆదేశించారు. అంతకు ముందు ఎంపిపి జాజాల భీమేశ్వరి, సర్పంచ్ దొంతుల శ్యామలలు అడిషనల్ కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఒ శ్రీనివాస్, తహసీల్దార్ మహేశ్వర్, ఎంపిడిఒ కట్కం ప్రబు, ఎంపిఒ కృపాకర్, సర్పంచ్ నేమూరి లతలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుండ బుచ్చవ్వ-గంగయ్య కూతురు గ్రామ సర్పంచ్ రమ్య-రాజేష్ వివాహం జగిత్యాల పట్టణంలోని వెన్నెల గార్డెన్‌లో జరగగా ఇట్టి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్. ఈ వివాహ మహోత్సవంలో మంత్రితో పాటు జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొనుగంటి శ్రీనివాసరావు, రాపల్లి సర్పంచ్ నల్ల శ్యామ్, గొల్లపల్లి మండల టీఆర్ఎస్ అధ్యక్షులు బొల్లం రమేష్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

**- నల్ల ఫౌండేషన్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి**



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలల కంటే అద్భుతంగా తయారవుతున్నాయని, వాటిలోనే పిల్లల సర్వతోముఖాభివృద్ధి సాధించబడుతుందని నల్ల ఫౌండేషన్ అధ్యక్షులు, ప్రముఖ టీఆర్ఎస్ యువనేత నల్ల మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో ఆయన డిజిటల్ పాఠాలను ప్రారంభించారు. అంతకుముందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య కోరిన మేరకు ఎస్సీ కాలనీ పాఠశాలకు ఆయన రూ.15,000 విలువైన ఎల్ఈడి టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు విద్యావ్యవస్థలో వ్యాపార ధోరణి పెరుగుతోందని, దానివల్ల భవిష్యత్తు తరాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. దీనివల్ల సామాజిక అంతరాలు పెరిగిపోయి, సమానత్వం కష్టతరమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు, ఆటపాటలతో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే వినూత్న కృత్యాలు నిర్వహిస్తున్నారని, పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. యువతతోనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని, కానీ కొందరు దుర్వ్యసనాలకు బానిసై తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యువతలో మార్పు రావాలని, ఆ మార్పు దేశ పురోగతికి దోహదం చేస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేద పిల్లల ప్రయోజనం కోసం అడగ్గానే టీవీ కొనిచ్చిన నల్ల మనోహర్‌రెడ్డికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నల్ల మనోహర్‌రెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు తీరు తెన్నులను కొనియాడుతూ శాలువా కప్పి ఆయనను ఘనంగా సన్మానించారు. ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యను నల్ల మనోహర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయునీలు కర్ర సమత, చెన్నూరి భారతి, గ్రామ యువత, విద్యార్థినీ, విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

# నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

**- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎస్.వినోద్**





**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** టీసెర్ప్ కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎస్.వినోద్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎపియంలు, సిసిల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాలకు సంబంధించిన సెర్ప్ కార్యక్రమాలైన బ్యాంకు లింకేజి 100 శాతం ప్రగతి ఈ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, తీసుకున్న రుణాలను ఖచ్చితమైన ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేయించాలని దాని ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించేలా చూడాలని, సంఘాల ఆర్థిక లావాదేవీలు నమోదు చేయాలని, నూతన స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయాలని, మార్కెటింగ్ కేంద్రాలను సంబంధించి టాబ్ డేటా పూర్తి చేయాలని ఇంకా జెండర్ కార్యక్రమాలు, సిహెచ్‌సి కార్యక్రమాలు, అభయహస్తం గూర్చి, విపిఆర్పీ నమోదు గూర్చి చర్చించడం జరిగింది. అదనపు ప్రాజెక్టు సంచాలకులు సుదీర్, దీపిఎంలు వనజ, మల్లేషం, వెంకటేషం, మానిక్ రెడ్డి, అన్ని మండలాల ఎపియంలు, డియంజిలు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాలకు సమ ప్రాధాన్యమిస్తున్న సిఎం కేసీఆర్

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**వెల్గటూర్,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని మతాలు, అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలోని ఎస్ఆర్ గార్డెన్ నందు క్రిస్టమస్ పండుగ కానుకగా క్రైస్తవులకు గిఫ్ట్ ఫ్యాక్స్‌ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదవాడు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం క్రిస్టమస్ గిఫ్ట్ ప్యాక్స్ అందజేస్తుందని అన్నారు. రాష్ట్రంలో పండుగలకు ప్రాధాన్యమిస్తూ బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు సారె పంపిణీ చేస్తున్నట్లు గానే రంజాన్ క్రిస్టమస్ పండుగలకు దుస్తులు అందజేస్తున్నట్లు, ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గంలో 4 వేల కుటుంబాలకు క్రిస్టమస్ గిఫ్ట్ ప్యాక్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 21న హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో క్రైస్తవులకు ముఖ్యమంత్రి కెసిఆర్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు విందుకు క్రైస్తవులందరు హాజరు కావాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి బి.సుధారాణి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొనుగంటి శ్రీనివాసరావు, బాధినేని రాజేంధర్, స్థానిక సర్పంచ్ గెల్లు శేఖర్, డిబ్ల్యూఓ నరేష్, క్రిస్టియన్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ రవికి వినతి

**- పత్రం అందించిన మున్సిపల్ కౌన్సిలర్ జయశ్రీరఘు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్‌గా ఏర్పడిన అనంతరం నేడు జిల్లాగా ఏర్పడడంతో పట్టణ విస్తీర్ణం పెంచితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని, జగిత్యాల 35 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ జయశ్రీరఘు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కౌన్సిలర్ జయశ్రీరఘు మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటీ 1952 సంవత్సరంలో మున్సిపాలిటీగా అవతరించడం జరిగిందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటి మున్సిపాలిటీ, కరీంనగర్ మున్సిపాలిటీ ఏర్పడక ముందే మన మున్సిపాలిటీ ఏర్పడిందని, మున్సిపాలిటీగా మారిన సమయంలో పట్టణ విస్తీర్ణం ఎంతైతో ఉండేనో ఇప్పటికి కూడ అంతే విస్తీర్ణం ఉందన్నారు. పట్టణ జనాభా పెరిగిన కొద్ది వార్డుల సంఖ్య పెంచుకోవడం జరిగింది తప్ప విస్తీర్ణం ఎప్పుడు పెంచిన దాఖలాలు లేవన్నారు. జగిత్యాల జిల్లాగా ఏర్పడిని తర్వాత మొన్నటికి మొన్న కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించు కోవడం జరిగింది. ఈ మాస్టర్ ప్లాన్లో కూడ ఎటువంటి విస్తీర్ణం పెంచిన దాఖలాలు లేవు. ఉన్న విస్తీర్ణం లోనే 38 వార్డులుగా ఉంటే దాన్ని 46 వార్డులుగా మార్చుకొని మిగిలిన 2 వార్డులు 47,48 వార్డులు ఆమ్లెట్‌గా ఉండే టిఆర్‌నగర్‌ను మాత్రం కలుపుకొని అందులో ఈ వార్డులు చేసుకోవడం జరిగిందన్నారు. జగిత్యాల టిఆర్‌నగర్‌లోకి మధ్యలో ఉండే దరూర్‌ను వదిలి టిఆర్‌నగర్ ఎందుకు కలుపుకున్నారో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. జగిత్యాల మున్సిపాలిటీ ఏర్పడి 70 సంవత్సరాలు అయినా కూడా జిల్లాగా మారిన కూడా 70 సెంట్ల విస్తీర్ణం పెరగలేదన్నారు. అన్యాక్రాంతంగా, కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోవడం వలన మున్సిపాలిటీకి సంబంధించిన ప్రభుత్వ భూములు అనేవి లేకుండా పోయినాయి. గత పాలకులు ఎస్సారెస్పీకి సంబంధించిన స్థలాలు కాపాడుకోవడం వల్ల ఇప్పుడు అవి కొంత వినియోగించుకోవడానికి అవకాశం దొరకింది కానీ, అదికూడా పూర్తిగా కేటాయింపులకు సరిపోగా ఇప్పుడు ఎవరికైనా స్థల కేటాయింపులు చేయాలంటే స్థలం లేని పరిస్థితి ఉందన్నారు. జగిత్యాల కరీంనగర్ రోడ్డులో గల ధరూర్‌ను, మోతె గ్రామాన్ని, ధర్మపురి రోడ్‌లో గల తిప్పన్నపేట్ గ్రామమును, గొల్లపెల్లి రోడ్‌లో గల గ్రామాలను పట్టణంలో విలీనం అయ్యే విధంగా రూపకల్పన చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పట్టణ విస్తీర్ణం పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణ ప్రజలందరి పక్షాన కోరుతున్నట్లు పేర్కొన్నారు.